



పోస్టల్ ఓటు వేసేందుకు గుంటూరు ఉమెన్స్ కాలేజీలో బారులు తీరిన ఉద్యోగులు

పోస్టల్ పోలింగ్.. ప్రహసనం



గుంటూరు ఏసీ కళాశాలలో క్యూ

- పోటెత్తిన ఉద్యోగులు.. ఓటింగ్‌లో గందరగోళం
- ఓటింగ్‌లో ఉద్దేశ పూర్వకంగా జాప్యం
- అస్తవ్యస్తంగా మారిన అధికారుల నిర్ణయాలు
- ఆర్వోల తీరుపై ఆగ్రహం, సిబ్బందితో వాగ్వాదం
- ఎక్కువ ఓటర్లకు తక్కువ బూత్‌లతో ఇబ్బందులు
- పోలింగ్ శాతాన్ని తగ్గించే కుట్ర అంటూ మండిపాటు
- జాబితాలో పేర్లు గల్లంతు.. దరఖాస్తు చేసినా మొండిచెయ్యే
- తాడికొండలో ఉద్యోగులను గెంటివేయించిన ఆర్వో

తెనాలి, గుంటూరు, పొన్నూరు టౌన్, నరసరావుపేట, చీరాల, బాపట్ల, మే 7: ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిపోతుంది.. అందరూ ఓటు వేయాలని పెద్దఎత్తున ప్రచారాలు, చైతన్య సదస్సులు అధికారులు నిర్వహిస్తున్నారు. అయితే తమ తోటి ఉద్యోగులు ఓటు వేసేందుకు వచ్చినా వారికి ఆ అవకాశం లేకుండా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ప్రహసంగా మార్చారన్న విమర్శలు వస్తున్నాయి. తొలి రోజు తక్కువ మంది ఓటర్లు ఉండటంతో ఎటువంటి అవాంతరాలు ఎదురుకాలేదు. మంగళవారం చోటుచేసుకున్న పరిణామాలు చూస్తే కావాలనే ఉద్యోగ ఓటర్లకు ఇబ్బందులు సృష్టించారా అన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలింగ్ ప్రక్రియ ప్రారంభంలోనే జాప్యం చేశారు. ఇక ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటులోనూ నిర్లక్ష్యం చూపారు. కనీస సౌకర్యాలు కూడా చాలాదగ్గర్ల కల్పించలేదు. బ్యాలెట్ ఓట్ల అమ్మకాలు జరగకుండా ఎన్నికల సంఘం తీసుకున్న కొత్త నిర్ణయాలు ఉద్యోగులకు అగ్ని పరీక్షగా మారాయి. గతంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఉద్యోగులు పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. అభ్యర్థులే పోస్టల్ బ్యాలెట్ సేకరించి వినియోగించుకునేందుకు ప్రయత్నాలు చేసేవారు. అయితే గడిచిన ఐదేళ్లలో చోటుచేసుకున్న పరిణామాలతో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీంతో ఈ దఫా ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉద్యోగులు ఉన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులపై అధికార పార్టీ నేతలు, అభ్యర్థులు ఒత్తిడితేవడంతో వారు రెండు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణలో దురుద్దేశపూరక వైఖరి అవలంభించారని ఉద్యోగులు వాపోయారు. తమ ఓటుకు సంబంధించి ఉద్యోగులు రెండు రోజుల నుంచి ఫిర్యాదులు చేస్తున్నా అధికారుల్లో చలనం లేదు. మంగళవారం పరిణామాలను దృష్టిలో ఉంచుకుని బుధవారమైనా అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతే కాక మరో రోజు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. బుధవారం పోలీసులకు అవకాశం కల్పించారు. అయితే ఎక్కువ మందికి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన బందోబస్తు ఉండడంతో గురువారం కూడా వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది తీరు వల్ల అనేకమంది తమ ఓటు హక్కు వినియోగించుకోలేక పోయారు. తమ వద్ద ఓటు లేదంటూ వెనుక్కు తిప్పి పంపారు. ఈనేపథ్యంలో గురువారం కూడా అవకాశం కల్పించి ప్రతి ఒక్క ఉద్యోగి ఓటు హక్కు విని యోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉంది.

కుట్రలపై అనుమానాలు

ప్రభుత్వ ఉద్యోగుల్లో 90 శాతం అధికార పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో వారు తమ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేస్తారనే భావనలో వైసీపీ నేతలున్నారు. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత ఎక్కువ మందిని ఓటుకు దూరం చేసే కుట్రలో భాగంగానే పోస్టల్ బ్యాలెట్‌లో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారా అన్న అనుమానాలు ఉద్యోగుల నుంచే వస్తున్నాయి. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి ఓటింగ్‌లో అవాంతరాలపై ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. దరఖాస్తు చేసుకున్నా జాబితాలో ఓటు లేకపోవడం, ఫెసిలిటేషన్ కేంద్రాలు తగినన్ని ఏర్పాటు చేయకపోవడం, ఓటు విషయంలో గందరగోళం తదితరాలపై కనీస చర్యలు లేవు. మరోవైపు ఆయా కేంద్రాల వద్ద వైసీపీ ప్రలోభాల పర్వం నడుస్తూనే ఉంది. గతానికి భిన్నంగా ఈ సారి ఎన్నికల్లో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం అత్యధికంగా ఫాం 12 దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఓటింగ్ శాతాన్ని తగ్గించడానికి ఎన్నికల అధికారుల ద్వారా వైసీపీ నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని సమాచారం. దీంతో ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి వారు ఓటు వేయకుండా చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేసి ఓటింగ్‌కు దూరమయ్యేలా చేయాలనే కుట్రలో భాగమే ఇదంతా అని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అరకొర ఏర్పాట్లతో పాటు ఎన్నికల అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ఓటు ఎక్కడ ఉందో చెప్పకుండా ఇబ్బందికి గురిచేస్తున్నారని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఒక్కో ఉద్యోగి రెండు రోజులుగా రెండుమూడు పోలింగ్ సెంట ర్లకు వెళ్లి తమ ఓట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గుంటూరు ఫోన్ లైట్ కాంతిలో ఓటు వినియోగించుకుంటున్న ఉద్యోగులు



బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

దరఖాస్తు చేసుకున్నా ఓట్లు గల్లంతు

విధుల నిమిత్తం బాపట్ల జిల్లాలో ఉంటూ మరో జిల్లా పరిధిలో ఓటు ఉన్న వారికి ఇక్కడి జిల్లా కేంద్రాల్లో ఓటు వేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. అయితే తమపేరు లేదని ఉద్యోగులు వాపోతున్నారు. జిల్లా మొత్తానికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 3,527 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉంది. అయితే ఓటు హక్కు వినియోగం కోసం వచ్చిన పలువురు ఉద్యోగులకు జాబితాలో పేరు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలిలో ఓటు హక్కు ఉన్న ఓ ఉద్యోగి విధి నిర్వహణ బాపట్ల జిల్లా వేమూరులో చేస్తుండడంతో ఓటు వినియోగానికి మంగళవారం బాపట్లకు రాగా జాబితాలో పేరు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఫాం 12 దరఖాస్తు చేసినా జాబితాలో పేరు లేకపోవడం ఏమిటని వాపోయారు. ఇదే రీతిన పలువురి ఓటు గల్లంతుకాగా వారి కోసం ఓ రిజిష్టర్ ఏర్పాటు చేశారు. ఈ జాబితాలో వంద వరకు నమోదు చేసుకున్నారు. ఫాం12 దరఖాస్తు చేసినా పేరు ఎందుకు లేదనే ప్రశ్నకు ఆర్వోల నుంచి సమాధానం కరువైంది. పోలీసు బలగాలు సరిపడా లేని జిల్లాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు వినియోగించుకుంటున్నారు. బాపట్ల జిల్లాలో 650 మంది క్యాడెట్లు ఎన్నికల విధుల్లో పాల్గొననడానికి అనుమతి తెలిపారు. వీరికి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి. అయితే కేవలం 150 మందికి మాత్రమే పోస్టల్ ఓటు వచ్చింది. వేరే జిల్లాలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు ఓటుకు దూరమయ్యారు.

ఫెసిలిటేషన్ సెంటర్లపై నిర్లక్ష్యం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సందర్భంగా 2019 నాటి సంఘటనలు పునరావృతం అయ్యాయి. ఫెసిలిటేషన్ సెంటర్లలో అరకొర వసతులు, ఓటర్లకు తగినట్లుగా కౌంటర్లు లేకపోవడం వంటివి తిరిగి చోటు చేసుకున్నాయి. దీంతో ఉదయం 8 గంటలకు క్యూలైన్‌లోకి వెళ్లిన ఓటరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి బయటకు రావడానికి మధ్యాహ్నం 2 గంటల వరకు సమయం పడుతుందని ఉద్యోగులు వాపోయారు. వేల సంఖ్యలో ఓటర్లున్న నియోజకవర్గాల్లోనూ ఫెసిలిటేషన్ సెంటర్‌లో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయలేదు. తొలి రెండు రోజులు కేవలం పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్లకు పోస్టల్ బ్యాలెట్ కావడం వలన పెద్దగా సమస్యలు రాలేదు. ఇందుకు కారణం వారి సంఖ్య చాలా తక్కువ. మంగళ ఒక్కో ఫెసిలిటేషన్ సెంటర్‌కి వేల సంఖ్యలో ఓటర్లు తరలివచ్చారు. వారిని అదుపు చేయలేక అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. ప్రత్యామ్నాయంగా ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నాలుగైదు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. గత నెల 10వ తేదీనే 'పోస్టల్ బ్యాలెట్లు... పాట్లు' అనే శీర్షికతో 2019లో ఫెసిలిటేషన్ సెంటర్లలో జరిగిన గందరగోళంపై కథనాన్ని ప్రచురించింది. అయినప్పటికీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందారు. ఈ కారణంగానే మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు ఫెసిలిటేషన్ సెంటర్లలో తీవ్ర గందరగోళం తలెత్తింది.

తెనాలిలో బేరసారాలు

తెనాలిలో పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం అధికార పార్టీ నాయకులు మంగళవారం రోజంతా బేరసారాలు చేపట్టారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో పది మందికి పైగా ఏజంట్ల పేరుతో వైసీపీ నాయకులు ఉండి బేరాలు చేస్తూనే ఉన్నారు. అయితే పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు నగదు తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. గత ఎన్నికల్లో రూ.2 వేలకు కక్కుర్తి పడితే లక్షల్లో నష్టాం తెచ్చారని, ఈ సారి మోసపోలేమని వారిముఖంపైనే తేల్చి చెప్పారు.

నరకం చూపారు..

ఓటు హక్కు వినియోగించుకునేందుకు కసిగా కదం తొక్కిన ఉద్యోగులకు ఎన్నికల అధికారులు నరకం చూపించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో అత్యధిక మంది గుంటూరు పశ్చిమలో నివాసం ఉంటున్నారు. వారిలో ఎక్కువ మందికి ఓటు ఎక్కడ ఉందనే విషయంపై సోమ, మంగళవారాల్లో అధికారులు గందరగోళం సృష్టించారు. అక్కడికి ఇక్కడికి అంటూ తిప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. ఇక పలు నియోజకవర్గాల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. కసిగా ఉన్న ఉద్యోగులు ఉదయమే వచ్చి పడిగాపులు కాశారు. తీరిగ్గా వచ్చిన అధికారులు ఆ తర్వాత కూడా తీవ్ర జాప్యం చేస్తూ వచ్చారు. ఉద్యోగ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో క్యూల్లో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7 గంటలకు కేంద్రం వద్దకు వచ్చిన ఉద్యోగులు సాయంత్రం 4 వరకు కూడా ఓటును వినియోగించుకోలేకపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనారోగ్య సమస్యలున్న వారు గంటలకొద్ది వేచి ఉండలేక, ఓటు వేయకుండా వెనుతిరగలేక సతమతమయ్యారు. వారే ఎదురు చూసి వెనక్కి వెళ్ళిపోతారులే అనే ఉద్దేశంగా పలు కేంద్రాల వద్ద పోలింగ్ వ్యవహారం సాగినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. అయినా మెజారిటీ సంఖ్యలో ఉద్యోగులు నిరీక్షించి మరీ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుంటూరు పశ్చిమలో రాత్రి 9 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ సాగింది.

ఓటేసే వరకు వెళ్లం..

ఓటు హక్కు కల్పించండి.. ఓటు వేసే వరకు వెళ్లేది లేదు.. అని తాడికొండకి సంబంధించి లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్రంలో ఉద్యోగ ఓటర్లు ఆందోళనకు దిగారు. మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ పక్రియ 11 గంటలకు ప్రారంభమైంది. తొలుత ఓట్లు ఉన్నాయని చెప్పి తీరా సాయంత్రం 5 గంటలకు ఓటు లేదు.. మీమీ నియోజకవర్గాలు, పనిచేసే చోటే ఓట్లు వేసుకోవాలని ఆర్వో గంగరాజు చెప్పటంతో ఉద్యోగులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి వర్షం పడు తున్న ఉద్యోగులు వర్షంలోనే నిల బడి ఓటు కోసం అభ్యర్థించారు. ఓ సందర్భంలో ఉద్యోగులను పోలీ సులు చేత బయటకు గెంటివేయించారు. దీంతో ఉద్యోగులు ఆందోళన చేశారు. తాడికొండ పరిధిలోని వారికి కూడా ఓటు లేదని చెప్పడంతో తాము ఎక్కడికి వెళ్లి వినియోగించుకోవాలో చెప్పాలని ఆర్వోపై మండిపడ్డారు. మీడియా ప్రతినిధులను పోలింగ్ కేంద్రం వద్దకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓటు వేసే వెళ్తామని ఉద్యోగులు భీష్మించారు. గుంటూరు జిల్లాలో పని చేసే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలన్న కలెక్టర్ ఆదేశాలతో ఉద్యోగులు శాంతించారు.

గుంటూరు పశ్చిమలో పరీక్ష

గుంటూరు లోక్‌సభ పరిధిలో 20,755 మంది పోస్టల్ ఓటర్లు ఉండగా ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఆ స్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. పలు కేంద్రాల్లో సాధారణ పోలింగ్ మాదిరిగా వేల మంది ఓటు వేసేందుకు రాగా గంటల తరబడి ఎండలోనే క్యూలైన్లలో ఉండాల్సి వచ్చింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి మహిళా కాలేజీ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మధ్యాహ్నం 11 గంటల వరకూ ప్రారంభం కాలేదు. 6 వేల మంది ఓటర్లున్న నియోజకవర్గంలో మూడు కౌంటర్లే ఏర్పాటు చేయడంపై ఆర్వో రాజ్యలక్ష్మీపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి గమనించిన టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించడంతో అదనపు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇక టెంట్లు వేయకపోవడంతో భారీ సంఖ్యలో తరలివచ్చిన ఓటర్లు ఎండలోనే నించోవాల్సి వచ్చింది. ఇలాగే జాప్యం జరిగితే సగం మంది కూడా ఓటు హక్కు వినియోగించుకోలేరని చెబుతున్నారు. ఓటింగ్ శాతాన్ని తగ్గించాలనే కుట్రతోనే అధికార పార్టీ మంత్రి విడదల రజనీ కుట్రలు పన్నుతోందని పలువురు ఆరోపించారు. పోలింగ్ కేంద్రంలోకి ఆయా అభ్యర్థులతో పాటు ఏజెంట్లకు మాత్రమే అవకాశం ఉన్నప్పటికీ వైసీపీ అభ్యర్థి విడదల రజిని వెంట ఏజెంట్లతో పాటు పార్టీ నాయకులు కూడా గుంపుగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లారు. పోలీసులు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు.

సదా.. మీ సేవలో

- ప్రజా సేవకోసమే మాతృభూమికి వచ్చాను..
- నా డబ్బును కాదు.. నా క్యారెక్టర్ చూసి భయపడుతున్నారు..
- ఐదేళ్లుగా ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు
- జగన్ అంటేనే భయపడిపోతున్నారు
- ఇంత ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని చూడలేదు
- భారీ మెజార్టీలతో టీడీపీ అభ్యర్థుల గెలుపు ఖాయం
- ఉద్యోగులు 90 శాతం మాకే ఓట్లు వేస్తున్నారు



8లో..

- ఆంధ్రజ్యోతితో టీడీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

చెలరేగిపోతోన్న వైసీపీ మూకలు





బాధితులను పరామర్శిస్తున్న యరపతినేని

నరసరావుపేట టౌన్, గురజాల టౌన్, ఈపూరు, పిడుగురాళ్ల, మే 7: పోలింగ్ సమయం సమీపిస్తోన్నది. ప్రచారానికి నాలుగు రోజులే గడువు. ఆరో రోజున పోలింగ్ జరగనున్నది. ఎక్కడికక్కడ ప్రచారాలు ఊపందుకున్నాయి. టీడీపీ అభ్యర్థులు జోష్ మీద ఉండగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో వైసీపీ మూకలు చేలరేగిపోతున్నాయి. టీడీపీ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వారే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు దాడులు చేస్తున్నాయి. సోమవారం నరసరావుపేటలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం వద్ద జరిగిన దాడి ఘటన మరువక ముందే మంగళవారం స్థానిక బాబాపేటలో వైసీపీ రౌడీలు పేట్రేగిపోయారు. టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు మానేడి మోహనరావు ఇంటిపై పెట్రో బాంబులు, రాళ్లు, కర్రలు, రాడ్లతో వైసీపీ నేతలు దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దాడిలో మోహనరావు, ఆయన బంధువులు అరుణ, కుంకు వెంకటకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పరామర్శించారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దాడులకు ఉసికొల్పుతున్నారని అరవిందబాబు ఆరోపించారు.

దైదలో వైసీపీ మూకల బీభత్సం

టీడీపీ నేతల ప్రచారంలో పాల్గొని ఇళ్లకు వెళ్తున్న వారిపై కాపుకాచి వైసీపీ మూకలు దాడి చేసిన ఘటన సోమవారం రాత్రి మండలంలోని దైదలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులు కాలెంకాయల వెంకయ్య, శ్రీనులు కూటమి తరఫున జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటికి వస్తుండగా వారింటి సమీపంలో కాపు కాసి ఉన్న వైసీపీ రౌడీ మూకలు జై జగన్ అంటూ కవ్వింపనకు దిగారు. వెంకయ్య వారి వద్దకు వెళ్లి మా ఇంటి ఎదురుగా మద్యం తాగడం ఏమిటి.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలన్నారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ మూకలు ఇనుప రాడ్లతో వెంకయ్యపై దాడి చేసి రోడ్డుపై ఈడ్చుకెళ్లారు. వెంకయ్య కుమారుడు శ్రీను అడ్డుకోబోగా అతడిపైన వరుసకు సోదరయ్యే పగడాల వెంకట్రావమ్మపై కూడా దాడి చేశారు. గ్రామస్తుల రాకతో వైసీపీ మూకలు పరారయ్యాయి. గాయపడిన వారిని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అర్ధరాత్రి 12 గంటల సమయంలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని బాధితులను పరామర్శించారు. శ్రీనుకు బలమైన గాయం కావడంతో అంబులెన్స్‌లో నరసరావుపేటకు పంపారు.

దాడి సమయంలో కానరాని పోలీసులు

దైద ఫ్యాక్షన్ గ్రామం. గ్రామంలో నలుగురు పోలీసులతో పికెట్ ఉంది. గ్రామంలో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. అయితే దాడి సమయంలో పోలీసులు కనిపించలేదు. దాడి రాత్రి 11 గంటలకు జరిగినా అర్థరాత్రి 12:30 గంటల వరకు కూడా పోలీసులు వైద్యశాలకు చేరుకోలేదు. అనంతరం బాధితుల వద్ద నుంచి ఫిర్యాదు స్వీకరించారు. వైసీపీకి చెందిన తెల్లమేకల చక్రవర్తి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, గుండెబోయిన సతీష్‌లను అరెస్టు చేసినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

కరాలపాడులో టీడీపీ నేత ఇంటిపై రాళ్లతో దాడి

పిడుగురాళ్ల మండలం కరాలపాడులో సోమవారం రాత్రి టీడీపీ నాయకుడు అనబోతుల ఆంజనేయరెడ్డి ఇంటిపై అదే గ్రామానికి చెందిన వైసీపీ మూకలు రాళ్లతో దాడి చేశాయి. ఆంజనేయరెడ్డి ఇంట్లో ముడేల సుబ్బారెడ్డి, మరికొందరు నేతలతో మాట్లాడుతుండగా తలుపునకు బయట గడియ పెట్టి రాళ్లు విసిరారు. దాడి సమాచారాన్ని ఆంజనేయరెడ్డి ఫోన్లలో బంధువులకు సమాచారం ఇవ్వగా వారు పెద్దసంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసుల రాకతో అక్కడున్న వారు వెనుతిరిగారు. ఆంజనేయరెడ్డి, సుబ్బారెడ్డిలు ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ అక్కసుతోనే వారిపై రాళ్ల దాడికి పాల్పడినట్లు తెలుస్తుంది.



బాధితులను పరామర్శిస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు, వేల్పుల సింహాద్రియాదవ్ తదితరులు

కారు దహనం..



ఈపూరు మండలంలోని ముప్పాళ్లలో టీడీపీ నాయకుడు మాజీ సర్పంచ్ మోదుగుల నరసింహారావు కారుకు మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టారు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు ఇంట్లో నిద్రిస్తున్న నరసింహారావుకు మంటలు విషయం తెలియజేశారు. గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలను ఆయన ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే తనపై కక్షతో కారుకు నిప్పు పెట్టారని నరసింహారావు తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు ఈపూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.3

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

గుంటూరు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. గుంటూరు ఈస్ట్				
2. గుంటూరు వెస్ట్				
3. తాడికొండ				
4. ప్రత్తిపాడు				
5. మంగళగిరి				
6. తెనాలి				
7. పొన్నూరు				
8. బాపట్ల				
9. రేపల్లె				
10. వేమూరు				
11. మాచర్ల				
12. గురజాల				
13. వినుకొండ				
14. చిలకలూరిపేట				
15. నరసరావుపేట				
16. పెదకూరపాడు				
17. సత్తెనపల్లి				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : శివశంకరీ దేవాలయం దగ్గర, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా


రోడ్‌షోలో ప్రజలకు అభివాదంచేస్తున్న పెమ్మసాని, నరేంద్రకుమార్

ముస్లింల హక్కులకు భంగం కలగనీయం

- గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్
- నరేంద్రకుమార్‌తో కలసి పొన్నూరులో రోడ్ షో
- వర్షంలోనూ అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

పొన్నూరుటౌన్, మే7: ముస్లింలు, క్రైస్తవుల హక్కులకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోబోమని కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ళ నరేంద్ర స్పష్టం చేశారు. మంగళవారం పొన్నూరు పట్టణంలో కూటమి అభ్యర్థుల రోడ్ షో జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఐలాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ పొన్నూరు గడ్డలో పుట్టిన ఆచార్య ఎన్జీరంగా రైతుల కోసం అహర్నిశలు పాటుపడ్డారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడి ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొస్తుందని ఆరోపించారు. ఈ చట్టం ద్వారా ప్రజల భూములు, పొలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పొన్నూరులో అక్రమ పాలన సాగిందని ఆరోపించారు. 700 ఎకరాలో అక్రమ మైనింగ్ సాగించి వందల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. ముస్లిం మైనార్టీలకు మాట ఇస్తున్నామని వారి హక్కులకు భంగం కలిగితే తాను కానీ, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కానీ రాజీనామాలు చేయటానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసారు. అబ్దుల్ కలామ్‌ను రాష్ట్రపతిని చేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు.

అరాచక పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలు సిద్ధం : ధూళిపాళ్ళ

వైసీపీ అరాచక పాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. మంత్రి అంబటి రాంబాబు క్యారెక్టర్ గురించి ఆయన అల్లుడే స్వయంగా చెప్పారన్నారు. అలాగే అయిన సోదరుడు అంబటి మురళి సత్తెనపల్లిలో చేసిన అకృత్యాల గురించి పలుమార్లు తాము నిరూపించినట్లు చెప్పారు. క్రికెటర్ అంబటి రాయుడు కుటుంబం గురించి మురళీ మాట్లాడటం విస్మయాని కల్గిస్తుందన్నారు. రాయుడు పెద్ద నాన్న అంబటి లక్ష్మణరావు న్యాయమూర్తిగా వ్యవహరించటంతోపాటు, వెల్లలూరు అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అంబటి మురళి 6 నెలల ముందు మామిళ్లపల్లి వచ్చి తానేదో ఉద్ధరించటానికి వచ్చిన్నట్లు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసన్న పాల్గొని అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయ బాబు, షేక్ కరిముల్లా, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుధాకర్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, తదితర్లతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విజయవాడకు ప్రధాని రాక

- విజయవాడ మార్గంలో వాహన రాకపోకలు దారి మళ్ళింపు

గుంటూరు, మే 7 : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ప్రధాని నరేంద్ర మోడి విజయవాడ వస్తున్నందున ఆ మార్గంలో వాహన రాకపోకలు దారి మళ్ళించినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. గుంటూరు వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళు అన్ని వాహనాలను బుధవారం మధ్యాహ్నం 1.00 గంట నుండి రాత్రి 8.00 గంటల వరకు దారి మళ్లించామన్నారు. గుంటూరు నుండి విజయవాడ వైపుకు వెళ్ళు వాహనాలను బుడంపాడు అండర్ పాస్ కింద నుండి నారాకోడూరు- చేబ్రోలు పొన్నూరు - చందోలు, చెరుకుపల్లి -భట్టిప్రోలు -రేపల్లె అవనిగడ్డ -మచిలీపట్నం మీదుగా హనుమాన్ జంక్షన్ దగ్గర నేషనల్ హైవే 16 లో కలవాలని కోరారు. అలాగే గుంటూరు నుండి హైదరాబాదుకు వెళ్లే వాహనాలు చుట్టుగుంట, పేరేచర్ల -సత్తెనపల్లి- పిడుగురాళ్ల మీదుగా హైదరాబాదు వెళ్ళాలన్నారు.

మంగళగిరి సమగ్రాభివృద్ధి..

లోకేశ్‌తోనే సాధ్యం

- సూపర్ సిక్స్‌తో ప్రజలందరికీ ప్రయోజనం
- వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి
- మంగళగిరిలో లోకేశ్ కుటుంబ సభ్యుల ప్రచారం


లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన లోకేశ్ కుటుంబ సభ్యులు



మంగళగిరి సిటీ, మే7: మంగళగిరిలో భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలంతా నారా లోకేశ్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేశ్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పట్టణంలోని 10, 11 వార్డుల్లో మంగళవారం లోకేశ్ కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డుల్లో ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ కరపత్రాలను పంచుతూ ప్రచారంలో పాల్గొన్నారు. స్థానికులు పలు సమస్యలను విన్నవించగా, ఆయా సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. లోకేశ్ కుటుంబ సభ్యులకు మంగళగిరి పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ మనుమడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేశ్ గత అయిదేళ్లుగా శ్రమిస్తూ మంగళగిరి ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లోకేశ్ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం పేరిట చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏటా రూ.15 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు ఉపాధి, భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలు లభిస్తాయన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పక్షవాతం వంద శాతం వున్న వారికి రూ.పది వేల చొప్పున పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి, సంక్షేమం జాడ లేవన్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను గాలికొదిలేశారని, మూడు రాజధానుల పేరిట అమరావతిని సర్వనాశనం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గ మన్నారు. ప్రజలకు మేలు చేయడం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరిమాధవి మణి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, శారదా దుర్గాప్రసాద్, కవిత ప్రసాద్, మంగళగిరి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలుపాల్గొన్నారు.


మంగళగిరి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న లోకేశ్ కుటుంబ సభ్యులు

పోస్టల్ బ్యాలెట్.. రీ పోలింగ్

- పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం
- చిలకలూరిపేట ఆర్వోకు షోకాజ్ నోటీసు.. ఏఆర్వో సస్పెన్షన్
- నేడు, రేపు రీపోలింగ్ ..


విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

చిలకలూరిపేట,మే7: చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 5వ తేదీన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సందర్భంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగాను రిటర్నింగ్ అధికారి బీ.నారదమునికి షోకాజు నోటీస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నాదెండ్ల తహసీల్దార్ డీవీబీ వరకుమార్‌ను సస్పెండ్ చేసినట్టు పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మంగళవారం తెలిసానే. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈనెల 8, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్‌ల రీ పోలింగ్ జరుగుతుందని ప్రకటించారు. ఈనెల 5న జరిగిన పోలింగ్‌లో పోస్టల్ బ్యాలెట్‌కు బదులు ఈవీఎం పేపర్ బ్యాలెట్ ను జారీ చేశారని పేర్కొన్నారు. ఈ పోలింగ్‌లో పాల్గొన్న 1,219 మంది ఉద్యోగులు తిరిగి ఈ రెండు రోజుల్లో పోలింగ్‌కు హాజరై పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. నాదెండ్ల మండలం గణపవరంలోని కేబీ జిల్లాపరిషత్ హైస్కూల్ లోనే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సక్రమంగానే జరిగిందని, ఎంపీ ఎన్నికకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ విషయంలోనే ఈతప్పు జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈవిషయంపై సమాచారం అందిన వెంటనే పూర్తి పరిశీలన జరిపి ఎన్నికల సంఘానికి నివేదించామని ఆయన పేర్కొన్నారు ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు తిరిగి పోలింగ్‌జరపాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. చిలకలూరిపేటలో జరిగిన సంఘ టన నేపథ్యంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఈవీఎంలు స్ట్రాంగ్ రూముకు చేరేవరకు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని ఎప్పటికప్పుడు పరిశీలన చేయిస్తామని ఆయన పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెల్లలూరు వాసులు

అంబటి రాయుడు కుటుంబాన్ని విమర్శిస్తే సహించబోం

పొన్నూరుటౌన్, మే7: క్రికెట్‌లో రాణించటం ద్వారా వెల్లలూరికే ఖ్యాతి తెచ్చిన అంబటి రాయుడు కుటుంబాని విమర్శిస్తే సహించబోయేది లేదని వెల్లలూరు జనసేన అధ్యక్షుడు సుదావసంత్ హెచ్చరించారు. మంగళవారం వెల్లలూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేసిన విమర్శలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబటి రాయుడు గ్రామ శివాలయ నిర్మాణానికి రూ.కోటి ఇచ్చారని రైతులు ఇబ్బందులు తొలగించటానికి మూడు కిలో మీటర్ల మేర మురుగు కాల్వలు తవ్వించారని, గ్రామ శ్మశాన వాటికకు రూ.10 లక్షలు, పాఠశాలల మరమ్మతులకు నిధులు, అనాధ చిన్నారుల విద్యకు నిధులు అందజేస్తున్నారని తెలిపారు. అంబటి మురళీకృష్ణ ఓటమే ధ్యేయంగా వెల్లలూరు వాసులు పనిచేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ, మండల ఉపాధ్యాక్షుడు గనిపిశెట్టి రామకృష్ణ, అంబటి శ్రీనివాసరావు, ఇమ్మడి శ్రీనివాసరావు, సూద అంకమ్మరావు, గూడపాటి కాలేశ్వరరావు, చందు డిల్లీ, ఇక్కుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మాదిగల ద్రోహి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్

కారంపూడి, మే 7: మాదిగ సామాజిక వర్గానికి సీఎం జగన్‌రెడ్డి ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగల ఓట్లు వేయించుకొని వారినే అణగదొక్కిన వ్యక్తి జగన్ అన్నారు. తోట త్రిమూర్తులు అనే వ్యక్తి మాదిగలకు శిరోముండనం చేయిస్తే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాల్సింది పోయే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి పక్కన పెట్టుకున్నారన్నారు. ఓ ఎమ్మెల్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కారుడ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేస్తే ఆఎమ్మెల్సీకి శిక్ష విధించకుండా పార్టీలో అత్యున్నత స్థానమిచ్చి వెంటతిప్పుకుంటున్నారన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మాదిగలంటే విశ్వాసం లేదన్నారు. మాదిగల పట్ల విశ్వాసం కలిగిన బ్రహ్మారెడ్డిని, కులమతాలకు అతీతంగా సాయం మందించే లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. సమావేశంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కటికల పేరయ్య మాదిగ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, కార్యదర్శి తోట నరసింహారావు, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి బలవన్మరణం

- కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య


కిషోర్ బాబు (ఫైల్)

పొన్నూరుటౌన్, మే7: పొన్నూరు పట్టణంలో సచివాలయ ఉద్యోగిగా పనిచేస్తున్న తుల్లుమిల్లి కిషోర్ బాబు(32) మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం నిడుబ్రోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్దకు చేరుకున్న కిషోర్ బాబు వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడుతూ చెరువులో వాటర్ లెవల్స్ పరిశీలించి నమోదు చేయటానికి వెళ్లతున్నటుగా చెప్పి చెరువు వద్దకు వెళ్లాడు. అయితే ఎంతసేపటికి తిరిగి రాకపోవటంతో స్థానిక సిబ్బంది చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడ చెప్పులు, ఇతర వస్తువులు ఉండటంతో అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అర్బన్ సీఐ భాస్కర్ గజ ఈతగాళ్లను రప్పించి చెరువులో వెతికారు. మధ్యాహ్నం సమయంలో కిషోర్ బాబు మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెలికితీశారు. అతనికి ఏడాది క్రితం చంద్రకళ అనే యువతితో వివాహమైంది. ఆమె కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. భార్య, భర్తలు మూడు నెలల క్రితమే బదిలీపై పొన్నూరు వచ్చారు. వారిద్దరు తరచూ ఘర్షణలు పడుతునట్లు సమాచారం. ఈ క్రమంలో సోమవారం కూడా ఘర్షణ పడిన భార్యాభర్తలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసుకోవటంతో ఇరువురిని పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మంగళవారం ఉదయం మరోసారి పోలీస్‌స్టేషన్‌కు రమ్మని పిలవటంతో మనస్థాపానికి గురైన కిషోర్ బాబు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని బంధువులు అనుమానిస్తున్నారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కిషోర్ బాబు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమన్లు అందుకున్న పోలీసులను

ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

చుండూరు, మే 7: జిల్లా తెలుగు యువత నాయకుడు గూదేటి బాలకోటిరెడ్డిని గతంలో అక్రమంగా నిర్బంధించి హింసించిన కేసులో కోర్టు సమన్లు అందుకున్న పోలీసులను ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. చుండూరుకు చెందిన జిల్లా తెలుగు యువత నాయకుడు బాలకోటిరెడ్డిని గతంలో చుండూరు ఎస్ఐ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నమోదు చేసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఉంచి చిత్ర హింసలకు గురి చేశారని ఆరోపించారు. దీనిపై బాధితుడు కోర్టును ఆశ్రయించగా తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు పోలీసులకు సమన్లు జారీ చేసిందన్నారు. గతంలో జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో పనిచేసిన సీఐ రాజమోహన్, ఎస్సైలు నవీన్‌కుమార్, పి.సురేష్, జి.రాజ్యలక్ష్మి, ఎ.చంద్రశేఖర్, డి.రామకృష్ణను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కోరారు.

అమరావతి రైతులను రోడ్డు పాలు చేశారు

- 1603వ రోజుకు రైతుల ఆందోళనలు


వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే7: మూడు ముక్కలాటతో రాజధాని అమరావతి రైతులను రోడ్డు పాలు చేశారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల ఆస్తులను సీఎం జగన్‌రెడ్డి చేతుల్లో పెట్టుకోవాలని చూస్తున్నాడని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు , రైతు కూలీలు మహిళలు చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు మంగళవారం నాటికి 1603వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మహిళా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసిన వైసీపీని ఈ ఎన్నికలలో తరిమి కొట్టాలన్నారు. అభివృద్ధికి తిలోదకాలిచ్చి వినాశనానికి ద్వారాలు తెరిచిన వైసీపీని శాశ్వతంగా ఇంటిలో కూర్చోబెట్టాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.65
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161,172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00


సభాస్థలి పరిశీలనలో జూలకంటి బ్రహ్మారెడ్డి, మధుబాబు

11న చంద్రబాబు మాచర్లకు రాక

- సభాస్థలిని పరిశీలించిన బ్రహ్మారెడ్డి, మధుబాబు

మాచర్లటౌన్, మే7: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 11వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్లకు రానున్నారు. మంగళవారం కూటమి అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబులు స్థలాన్ని పరిశీలించారు. రింగురోడ్డు, చిన కాన్వెంట్, అంబేద్కర్ సెంటర్ ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించి అనువైన ప్రదేశంపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బండారు నాగేశ్వరరావు, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, వీరు, లింగయ్య, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


వేమవరం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న లావు మేఘన

మచ్చలేని నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు

- పల్నాడులో విద్య, వైద్యం, సాగునీటికి అవిరళ కృషి చేశారు
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ లావు సతీమణి మేఘన

మాచవరం, మే 7: గత ఐదేళ్లలో నరసరావుపేట ఎంపీగా పనిచేసి అనేక రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అవినీతి మచ్చలేని నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన సతీమణి మేఘన తెలిపారు. నరసరావుపేట ఎంపిగా పల్నాడు ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అనేక రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత శ్రీకృష్ణదేవరాయలుకే దక్కుతుందని స్పష్టం చేశారు. మంగళవారం మాచవరం మండలం వేమవరం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్నాడుప్రాంతంలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి, పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణానికి, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక వ్యక్తి చేతనైనా తన భర్త అవినీతిపరుడని చెప్పిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటారని ఆమె సవాల్ విసిరారు. పల్నాడు ప్రాంతంలోని అనేక గ్రామాలలో సొంత నిధులతో రైతులకు సంబంధించిన పొలాల లింకురోడ్లు అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వ, పార్టీపరంగా వ్యక్తిగతంగా అనేకమందికి సహాయ సహకారాలు అందించారన్నారు. శ్రీకృష్ణదేవరాయలు పల్నాడుప్రాంతంలో అందరి మన్ననలను, మనసులను గెలిచారని తెలిపారు. ఆమె ప్రచారకార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుదె లక్ష్మీనారాయణ, మండల జనసేన అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కొలగాని శివ, ఏసుపొంగు ఆనందరావు, మీసాల నాగేశ్వరరావు, గోళ్ల గంగాధర్, అట్లూరి అంజిరెడ్డి, పొదిల నరసింహారావు, కామిశెట్టి సైదయ్య, మోమిన్ సైదావలి, పంపనీడి పుల్లయ్య, మద్దిరాల రమేష్, గెల్లా నాగేశ్వరరావు, గెల్లా ఆదాం, ఆతుకూరి శ్రీనివాసరావు, పూసల సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

అమరావతి, పోలవరం విధ్వంసకులను ఓడిద్దాం

- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

అచ్చంపేట, మే 7: అమరావతి విధ్వంసం చేసి పోలవరాన్ని అటకెక్కించిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడిద్దామని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పెదకూరపాడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే శంకరరావు ఓటమి తప్పదని, అందుకే ఆయన ప్రచారం కూడా మాని వేశాడని విమర్శించారు కుటుంబాల్లో కలహాలు సృష్టిస్తున్నాడని, ఆయన కుట్రలు పని చేయవన్నారు. అమరావతి నిర్మాణం టీడీపీతోనే సాధ్య మవుతుందన్నారు. జగన్ నేర వ్యవహారాలను అమలు చేస్తున్న సీఎస్ జవహార్‌రెడ్డిని విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లల్లో కోట్లాది రూపాయల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, టీడీపీ అధికారంలోకి రావటంతో రద్దయిన 27 పథకాలను పునరుద్ధరిస్తామని మాణిక్యరావు అన్నారు. సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు, ఏసుపోగు నాగయ్య, గాలి శశిధర్, డి.అశోక్, చిలకా లక్ష్మయ్య పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి సాగనంపాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

పెదకూరపాడు, మే 7: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చాక ప్రజలను నమ్మించి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో బీసీలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని అన్నారు. ఈ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వం 8.34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 పదవులు బీసీలకు దూరం చేశారని అన్నారు. బీసీలను దగా చేసిన జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మోదుగుల చంద్రశేఖర్, డాక్టర్ అవ్వారు ప్రసాద్, కోరంపల్లి నరేంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాష్యం నరసయ్య, మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు తదితరులు ఉన్నారు.

గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు డీఆర్ఎం ఎం.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెంబర. 08323 సంబల్‌పూర్ - కాచీగూడ రైలు ఈ నెల 13, 20 తేదీల్లో రాత్రి 9 గంటలకు బయలుదేరి గుంటూరు, సత్తెనపల్లి, నడికుడి మీదగా మరుసటి రోజు మధ్యాహ్నం 1.30కి గుంటూరు, రాత్రి 9.50కి కాచీగూడ చేరుకొంటుంది. నెంబరు. 08324 కాచీగూడ -సంబల్‌పూర్ ప్రత్యేకరైలు ఈనెల 14,21 తేదీల్లో రాత్రి 11.20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు వేకువజామున 4.35కి గుంటూరు, రాత్రి 11.45కి సంబల్‌పూర్ చేరుకొంటుంది. నెంబరు 07387 హుబ్లీ-నారాల గన్ ప్రత్యేక రైలు ఈనెల8నుంచి జూన్ 5వరకు ప్రతీ బుధవారం మధ్యాహ్నం 12.05కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక గురువారం 1.40కి గుంటూరు, శుక్రవారం రాత్రి 11 గంటలకు నారాలగన్ చేరుకొంటుంది. నెంబరు. 07388 నారాలగన్ - హుబ్లీ రైలు ఈ నెల 11 నుంచి జూన్ 8వ తేదీ వరకు ప్రతీ శనివారం రాత్రి 11 గంటలకు బయలుదేరి సోమవారం రాత్రి 8.50కి గుంటూరు, మంగళవారం ఉదయం 9గంటలకు హుబ్లీ చేరుకొంటుంది. నెంబరు. 07188 సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈ నెల 14వ తేదీ మంగళవారం ఉదయం 8గంటలకు బయలుదేరి పిడుగురాళ్ల, సత్తెనపల్లి మీదగా మధ్యాహ్నం 12.30కి గుంటూరు, సాయంత్రం 6.45కి కాకినాడ టౌన్‌కు చేరుకొంటుంది.

67,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 70,843 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 67,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 55,550 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000
నెంబరు. 5	9000	14000
273	10000	13500
341	8500	16500
4884	9000	13000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20300
బ్యాడిగి	9000	15500
దేవనూరు డీలక్స్	9000	15000
తెల్లకాయలు	5000	11000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న ఉద్యోగ సంఘ నాయకులు

పశ్చిమలో పది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

● ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల

గుంటూరు(తూర్పు), మే 7: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 6,000 పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉన్నప్పటికీ కేవలం మూడు బూత్‌లను మాత్రమే ఏర్పాటు చేసారని దీంతో ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సందర్భంగా మంగళవారం నగరంలోని ఎన్నికల కేంద్రాల వద్దకు వెళ్లి రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం కూడా ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవీఎం పోలింగ్ బూత్‌లో రోజుకి 1000 మంది మాత్రం వేయగలిగితే, పోస్టల్ బ్యాలెట్‌లో కేవలం 300 ఓట్లు మాత్రమే వేయగలరని, ఈ విషయాన్ని ఎన్నికల అధికారులు గమనించాలన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని అధికంగా ఉండే పశ్చిమ నియోజకవర్గంలో 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేగాక మిగిలిన పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడం వలన ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండి ఎంతో మంది ఉద్యోగులు నిరాశకు గురై వెనుతిరిగిన పరిస్థితి ఏర్పడిందని, అయా కేంద్రాల వద్ద పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, సుకుమార్, బ్రహ్మారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, విజయ్ బాబు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న సీబీసీ క్షేత్ర ప్రచార అధికారి రమేష్‌చంద్ర

ఓటు వేయడం పౌరుల బాధ్యత

● సీబీసీ గుంటూరు, కృష్ణ జిల్లాల క్షేత్ర ప్రచార అధికారి రమేష్‌చంద్ర

గుంటూరు సిటీ, మే 7 : ఓటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని పౌరులు తమ బాధ్యతను నెరవేర్చాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) గుంటూరు, కృష్ణ జిల్లాల క్షేత్ర ప్రచార అధికారి ఆర్.రమేష్‌చంద్ర పిలుపునిచ్చారు. గుంటూరు లాం పరిధిలోని చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం క్రమ బద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గుంటూరు జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశంలో సగర్వంగా తలెత్తుకుని నిలిచేలా ప్రజాస్వామ్యయుత, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించాలని కోరారు. చలపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులు, మిత్రులకు ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రచారం చేయాలని కోరారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా, సీబీసీ తయారు చేసిన 'ఓటరు అక్షరాస్యత, అవగాహన, భాగస్వామ్యం' కరపత్రికను డాక్టర్ ఎం.చంద్రశేఖర్ విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్వహించిన క్విజ్ విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా సీబీసీ క్షేత్ర ప్రచార అధికారి ఆర్.రమేష్‌చంద్ర విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ ఎం.చంద్రశేఖర్ విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా గుంటూరు-అమరావతి రహదారిపై విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.



ప్రవాసాంధ్రులతో పాలక వర్గ కమిటీ సభ్యులు

దాతల సహకారం మరువలేనిది

● కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని

గుంటూరు(తూర్పు), మే 7 : బాలికల వసతి గృహానికి, నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయానికి దాతలు అందజేస్తున్న సహకారం మరువలేనిదని కమ్మ జన సేవ సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు అన్నారు. కుందుల రోడ్డులోని బాలికల వసతి గృహాన్ని మంగళవారం ప్రవాసాంధ్రులు సందర్శించి విద్యార్థినులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన భవన నిర్మాణానికి ఎన్నారైలు జక్కంపూడి రాము, ఉన్నం శ్రీకాంత్, కాజా చంద్రశేఖర్‌లు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షల విరాళం, ఏపీ జన్మభూమి ట్రస్ట్ తరుపున కోమటి జయరాం రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించారు. సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ విరాళాన్ని ప్రకటించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రూ.50 లక్షల విరాళాన్ని ప్రకటించిన కోమటి జయరాంను అభినందిస్తూ, ఇక్కడ చదువుతున్న విద్యార్థినులకు అమెరికాలో అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం అమెరికాలోని ఉపాధి అవకాశాలు, సాంకేతిక విద్యపై ఎన్నారైలు బొల్లినేని సాయి, మాగులూరి భానుప్రకాష్, వేమన సతీష్ తగు సూచనలు చేశారు. అనంతరం ఎన్నారైలను పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు వడ్లమూడి నాగేంద్రం, గోరంట్ల పున్నయ్య చౌదరి, వడ్లమూడి శివరామకృష్ణయ్య, ఘంటా పున్నారావు, పెద్ది సాంబశివరావు, గౌరవ అధ్యక్షుడు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, గౌరవ సలహాదారు కన్నెగంటి బుచ్చయ్య, మన్నవ సుబ్బారావు, పలువురు ఎన్నారైలు పాల్గొన్నారు.

వైసీపీ నేత కోనూరు సతీష్‌శర్మ రాజీనామా

గుంటూరు, మే 7 : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైసీపీ బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యుడు కోనూరు సతీష్‌శర్మ రాజీనామా చేశారు. వైసీపీలో బ్రాహ్మణులకు జరుగుతోన్న అవమానాలు భరించలేకనే పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేశామని, బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యుడిగా పార్టీ విజయానికి విశేష కృషి చేశామన్నారు. అయినప్పటికీ పార్టీలో బ్రాహ్మణులకు జరుగుతోన్న అవమానాలను జీర్ణించుకోలేక రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

విజయవాడ రోడ్డు షోకు 10 వేల మంది హాజరు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్

గుంటూరు సిటీ, మే 7 : ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవాడలో నిర్వహించనున్న రోడ్డు షోకి గుంటూరు జిల్లా నుంచి 10 వేల మంది హాజరుకానున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోడ్ షోలో నరేంద్ర మోదీతో పాటు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ ర్యాలీలో బీజేపీ కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

లోకేశ్, పెమ్మసాని గెలుపు కోసం ప్రచారం

మంగళగిరి, మే 7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున పోటీ చేస్తున్న మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పట్టణంలోని 27, 29 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన నేతలు ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల తాలూకూ కరపత్రాలను పంపిణీ చేశారు. లోకేశ్, చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మాజీ కౌన్సిలరు మన్నెం అరుణ కుమారి, టీడీపీ నేతలు మన్నెం శ్రీనివాసరావు, రాయపాటి వెంకటేశ్వరరావు, రాయన శ్రీనివాసరావు, పోతినేని వెంకటేశ్వరరావు, పోతినేని మోహనరావు, కరీముల్లా, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం

● పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి



రెబ్బా కిశోర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న గల్లా మాధవి

గుంటూరు, మే 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుజ్జనగుండ్ల అభివృద్ధికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ-జనసేన- బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి హామీ ఇచ్చారు. గుంటూరు 39, 42, 43 వ డివిజన్లలోని గుజ్జనగుండ్ల, బొడ్డురాయి సెంటర్, సాయికృష్ణ నగర్, సుగాలీ కాలనీ, యస్‌వీయన్ కాలనీలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్లలో వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని, రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రజలు సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా కోరుకుంటారని, పాలకులు దానికి తగ్గట్టు అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఆమె తెలిపారు. ఈ రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపే ఏకైక నాయకుడు చంద్రబాబేనని మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య, షేక్ మీరాబీ, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, లంకా ఉదయ్, కొమ్మినేని కోటేశ్వరావు, జమ్ముల వీరాంజనేయులు, వడ్లమూడి వెంకటేశ్వరావు, బెజవాడ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా కిషోర్

గుంటూరు 22వ డివిజన్‌కు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బా కిషోర్ మంగళవారం గల్లా మాధవి సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనకు కండువా కప్పి ఆమె పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెబ్బా కిషోర్ మాట్లాడుతూ వైసీపీలో ఎస్సీలకు విలువ లేకుండా పోయిందని, ఎస్సీ కార్పొరేషన్‌ను జగన్ రెడ్డి నిర్వీర్యం చేసారని, దళితులపై దమనకాండ జరుగుతున్నా కూడా తాము చూస్తూ ఉండిపోయామని, నోరెత్తి ఇది అన్యాయం అని చెప్పలేని స్థితిలో తాము ఉన్నామని, ఇక ఆ పార్టీలో ఉండలేమన్న భావనతో వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు చెప్పారు.

మాధవిని కలిసిన మైనార్టీస్ వెల్ఫేర్ సొసైటీ నేతలు

గుంటూరు మైనార్టీస్ వెల్ఫేర్ సొసైటీ నేతలు గల్లా మాధవిని మర్యాద పూర్వకంగా కలుకున్నారు. మైనారిటీల సమస్యలపై మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మైనార్టీల సంక్షేమం కోసం తాము ప్రత్యేక మ్యానిఫెస్టో రూపొందించుకొని పని చేయనున్నట్లు వారికి తెలిపారు. ఇటీవల టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన కసుకుర్తి హనుమంతరావుకు గల్లా మాధవి అభినందనలు తెలిపారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.



గల్లా మాధవికి వినతిపత్రం అందిస్తున్న మైనార్టీ నేతలు

టీడీపీ విజయంతోనే అభివృద్ధి సాధ్యం

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నసీర్



ఇంటింటి ప్రచారంలో మహిళలకు పథకాల గురించి వివరిస్తున్న నసీర్

గుంటూరు, మే 7(ఆంధ్రజ్యోతి): రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు 17వ డివిజన్ సాయికృష్ణ నగర్‌లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ ముందుకు కొనసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడికి బతికే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. పేదలకు అందాల్సిన పథకాల సొమ్మును వైసీపీ ప్రభుత్వం వాళ్ల సామాజికవర్గానికి సంబంధించిన కాంట్రాక్టర్లకు నిధులు మళ్లించి ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. వచ్చే నెల నుంచి ప్రతి ఒక్కరికి రూ.4 వేలు చొప్పున పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు ఎవరు ప్రవేశపెట్టలేదని, రానున్న రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీద చేస్తున్న దుష్ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఎన్నికల్లో కూటమి తరుపున పోటీ చేస్తున్న తనను, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి, బీసీలకు రక్షణ చట్టం తదితర అంశాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మల్లంపూడి శ్రీనివాస్, నూరే శ్రీను, అలీ, వజ్జా లక్ష్మి, రహిమున్నిసా, జగన్, గోగినేని హరికృష్ణ, కొత్తగంటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



నసీర్‌ను సన్మానిస్తున్న స్థానిక టీడీపీ నేతలు

అల్లూరి సీతారామరాజు పోరాటాలు స్ఫూర్తిదాయకం

● దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా కన్వీనర్ సుధాకర్



అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు, మే 7 : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాలు దేశవ్యాప్తంగా విప్లవ ఉద్యమానికి బాటలు వేశాయని, ఆయన త్యాగాలు, విప్లవ పోరాటాలు వర్తమాన, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) జిల్లా కన్వీనర్ డి.సుధాకర్ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా స్థానిక నాజ్ కూడలి వద్ద గల సీతారామరాజు విగ్రహానికి పీడీఎం ఆధ్వర్యంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, బహుజన పొలిటికల్ సెంటర్ సమన్వయకర్త సాదు మాల్యాద్రి, బహుజన డెమొక్రటిక్ పార్టీ టెన్నిస్ రాయ్, న్యాయవాది నికా సురేష్, యానాది డెవలప్‌మెంట్ బాపట్ల ఏసుబాబు, ఆర్.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి వి.ముత్తయ్య, యానాది డెవలప్‌మెంట్ సంఘ అధ్యక్షుడు బాపట్ల ఏసుబాబు, భీం భారత్ పాగళ్ల ప్రకాష్, దొడ్డ రాజేంద్రప్రసాద్, దళిత ఉద్యమ వేదిక గంటా ప్రభుదాసు,ఆర్.పి.ఐ ముత్తయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి స్ఫూర్తి ప్రదాత అల్లూరి

గుంటూరు, మే 7 : తెలుగు జాతి స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు అని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మంగళవారం నాజ్ సెంటర్‌లోని అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారి స్ఫూర్తి నింపిన అల్లూరి అమరుడై వందేళ్ళు అయిందని, అయినా ఆయన సేవలను, ఆయన పోరాటం ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. అల్లూరి స్ఫూర్తి యువతలో నేటికీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, పీఎస్ మూర్తి, చంద్రయ్య, ఆర్‌వీ సింగరయ్య, ఎల్ మురళీకృష్ణ తదితరులున్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ప్రత్తిపాడు ఎన్డీఏ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మే 7: ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎన్డీఏ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన రూరల్ మండలపరిధిలోని తురకపాలెం, చిన్నపలకలూరు. పెద పలకలూరు ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేపట్టక పోవడం దారుణమన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కల్పించ లేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు పెరిగిన కరెంటు బిల్లులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే స్థానిక సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాకుమాను మండలంలో ప్రచారం

కాకుమాను, మే 7: మండలపరిధిలోని తెలగాయపాలెం, బోడిపాలెం, కోతివానిపాలెం గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిల్లో ప్రార్థనలు అనంతరం గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోసం చూస్తున్నారన్నారు. గడచిన ఐదేళ్లలో అభివృద్ధికి ఏపీ ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కక్షలు, వేధింపులతో జగన్ కాలం వృథా చేశారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులు అయిన పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, కొల్లా వీరయ్య చౌదరి, వేణుగోపాలరావు, చెన్నుపాటి రామకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా డప్పు కొడుతున్న బూర్ల రామాంజనేయులు

నేడు తాడేపల్లికి రానున్న సీతారాం ఏచూరి

తాడేపల్లి టౌన్, మే 7: ఇండియా కూటమి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్, ఎంపీ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ల విజయాన్ని కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణంలోని కృష్ణుడి సెంటర్లో బుధవారం సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె మస్తాన్‌వలి, సీపీఎం సీనియర్ నాయకులు పి.మధు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, అభ్యర్థులు పాల్గొంటారు.



తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు, నాయకులు

టీడీపీ కూటమి ప్రభంజనం ఖాయం

● టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్

గుంటూరు, మే 7 : రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రత్తిపాడు ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళిమోహన్ ధీమా వ్యక్తం చేశారు. తాడికొండ నియోజకవర్గం ఫణిదం గ్రామంలో సర్పంచ్ బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 21 వ డివిజన్ కృష్ణబాబు కాలనీలో చింతలదేవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాల్లో ఆయన హాజరై ప్రసంగించారు. పట్టాభిపురంలోని తాడిశెట్టి కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సీఆర్ నగర్ కు చెందిన వైసీపీ శ్రేణులు కుంచపు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మూకుమ్మడిగా తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా టీడీపీ కూటమికి జోరుగా అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, చేసినా ఓటమిని నుంచి తప్పించుకోలేరని మురళీమోహన్ హెచ్చరించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు తిరుపతి, ఏసునాథం, శ్రీనివాసులు, భాస్కర్, మంగారావు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాదిగ దండోరా సభ్యులు

వర్గీకరణపై మాట తప్పిన జగన్

● మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నెకంటి

గుంటూరు(తూర్పు), మే 7 : ఎస్సీ వర్గీకరణపై జగన్ మాట తప్పి, మడమ తిప్పాడని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ మాదిగ మండిపడ్డారు. స్థానిక అంబేద్కర్ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్లీనరీ సమావేశాల్లో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానాలు చేసి, క్యాబినెట్ సమావేశాల్లో మాత్రం దానిని ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. పైగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి, ఎస్సీల సంక్షేమానికి రూపొందించిన 27 పథకాలను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీట్లు కేటాయింపులో కూడా సామాజిక న్యాయం పాటించలేదని, వైసీపీలో మాదిగలకు తగిన గుర్తింపు, గౌరవం లేవన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మాదిగలకు 15 సీట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. అన్ని విధాలుగా మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న టీడీపీ, ఎన్డీఏ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం చేస్తున్నట్టు వివరించారు. ముఖ్యంగా గుంటూరు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి, నసీర్ అహ్మద్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టోలో మాదిగలకు వచ్చే పథకాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘ నాయకులు కాకర్లమూడి రమేష్, మానిపోగు రమేష్, సుద్దపల్లి వినోద్‌బాబు, ఎడ్లపల్లి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగరంపాలెం సీఐగా మధుసూదనరావు



నగరంపాలెం సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న మధుసూదనరావు

గుంటూరు, మే 7 : నగరంపాలెం సీఐగా ఎం.మధుసూదనరావును నియమించారు దీంతో మంగళవారం ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. కొద్ది నెలలుగా నగరంపాలెం సీఐగా లోకనాథం బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల పశ్చిమ నియోజకవర్గం నుంచి విడదల రజని అనే పేరు గల మరో మహిళ స్వతంత్ర అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసేందుకు ముందుకు వచ్చిన విషయంలో ఆమెను స్టేషన్ తీసుకురావడం, ఆ తర్వాత స్టేషన్ వద్ద వదిలివేయగా, అక్కడి నుంచి వైసీపీ నాయకులు అపహరించుకుపోవడం, దీనిపై హైకోర్టులో పిటీషన్ ఫైల్ కావడం వంటి అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేశారు. వీటన్నింటి నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఈ ఘటనపై విచారణ జరిపించి నగరంపాలెం సీఐ లోకనాథంను వీఆర్‌కు బదిలీ చేశారు. అప్పటి నుంచి నగరంపాలెం సీఐ కుర్చీ ఖాళీగా ఉంది. అయితే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సీఐగా ఎం.మధుసూదనరావును నియమించారు. గతంలో ఆయన కొత్తపేట సీఐగా పని చేశారు. ఆ తర్వాత చేబ్రోలు సీఐగాను, ఇటీవల తాడేపల్లి సీఐగా పనిచేస్తూ వీఆర్‌కు వెళ్లారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ మధుసూదనరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు స్టేషన్ పరిధిలో శాంతియుతంగా జరిగేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతామని, అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్టేషన్ పరిధిలోని ఓటర్లందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

వైభవంగా మహా గణపతికి అభిషేకం



మహా గణపతి స్వామి

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులోని శ్రీ వైకుంఠ శ్రీనివాసమూర్తి దేవాలయంలో మహా గణపతి స్వామికి ప్రత్యేక అభిషేకాలను భక్తుల సమక్షంలో నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆవు పాలు, పన్నీరు, కొబ్బరి నీరు, గంధంతో అభిషేకించి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు తోట రామకృష్ణ, తిరుమలశెట్టి భరత్, బాబు, తోట సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.





సదా.. మీ సేవలో



గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంలో ఆయన తొలిఅడుగు అదిరిపోయింది. అధికార వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. ముగ్గురు అభ్యర్థులను మార్చింది. రాజకీయాలకు కొత్త అయినా ఏమాత్రం తడుముకోకుండా ధీటుగా వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఆయనే డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్. ఆయన ప్రచార సరళి, ఆయన సభలకు వస్తున్న జనస్పందన చూస్తే గెలుపుకాదు, ఎంత భారీ మెజార్టీ అనేదే ఇప్పుడు అంతా చర్చించుకొంటున్నారు. ఏళ్ల తరబడి అమెరికాలో ఉన్నా ఆ భాషని ఎక్కడా ఉపయోగించకుండా అచ్చ తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన మంగళవారం ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

- ప్రజా సేవకోసమే మాతృభూమికి వచ్చాను..
- నా డబ్బును కాదు.. నా క్యారెక్టర్ చూసి భయపడుతున్నారు..
- ఐదేళ్లుగా ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు
- జగన్ అంటేనే భయపడిపోతున్నారు
- ఇంత ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని చూడలేదు
- భారీ మెజార్టీలతో టీడీపీ అభ్యర్థుల గెలుపు ఖాయం
- ఉద్యోగులు 90 శాతం మాకే ఓట్లు వేస్తున్నారు
- ఆంధ్రజ్యోతితో టీడీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్... తెలుగుదేశం పార్టీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి. ప్రస్తుతం ఈ పేరు జిల్లాలోనే కాదు, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా మార్మోగుతోంది. జాతీయ మీడియా సైతం ఆయన ఇంటర్వ్యూల కోసం వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇక్కడికి వస్తోంది. అంతలా ఆయన క్రేజ్ సంపాదించుకొన్నారు. కిందిస్థాయి నుంచి కష్టపడి మెట్టుమెట్టు ఎక్కుతూ ఆయన ఎదిగారు. అమెరికాలో రూ.వేల కోట్ల సంపాదన, విలాసవంతమైన జీవితం. ఇవన్నీ వదులుకొని ప్రజాసేవ కోసం మాతృభూమికి తరలివచ్చారు. ఆయన మనోభావాలు ఆయన మాటల్లోనే..

ప్రశ్న: ప్రజా స్పందన మీకు ఎలా ఉంది?

జవాబు: ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో అభివృద్ధి లేదు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇలానే ఉంటే రాష్ట్రాన్ని సీఎం జగన్ అమ్మేస్తాడన్న భయం ప్రజల్లో ఏర్పడింది. దాంతో గత ఎన్నికల్లో ఆయనకు అండగా నిలిచిన వివిధ వర్గాలు ఇప్పుడు మాకు నీరాజనాలు పడుతున్నాయి.

ప్రశ్న: ప్రజలు ఎక్కువగా ప్రస్తావిస్తున్న సమస్యలు ఏమిటి?

జవాబు: ఎక్కడికెళ్లినా ప్రజలు నాలుగే సమస్యలపై అడుగుతున్నారు. తాగునీరు లేక గ్రామాల్లో అల్లాడుతున్నారు. రోడ్లు వేయడం అనేది వైసీపీ ప్రభుత్వం మరిచిపోయింది. కేవలం 20, 30 చదరపు గజాల ఇళ్లల్లో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారు వారంతా తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకొంటున్నారు. డ్రైనేజీ సమస్య నియోజకవర్గం అంతటా తాండవిస్తోంది. చివరగా మా పిల్లలకు ఉద్యోగాలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ప్రశ్న: మీ వద్ద ఉన్న పరిష్కార మార్గాలేమిటి?

జవాబు: తాగునీటి సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకాన్ని అందిపుచ్చుకోవాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ పరంగా మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయాలి. దానిని మా అధినేత మేనిఫెస్టోలో పెట్టారు. దాంతో ఇంటింటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి తీరుతాం. రోడ్లు అనేవి అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల్లో ఒకటి. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి ఎక్కడైతే రోడ్లు దెబ్బతిని ఉన్నాయో వాటిని దశలవారీగా నిర్మిస్తాం. మూడో దశలో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టిపెడతాం. ఇళ్లు లేని వారికి కచ్చితంగా పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ఎన్ఆర్ఐల సహకారం తీసుకొంటాం. ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడానికి కృషిచేస్తాను. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రాబోయే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనకు గట్టిగా ప్రయత్నిస్తా.

ప్రశ్న: రాజకీయాల్లో తొలి అడుగు ఎలా ఉంది?

జవాబు: నా తొలి అడుగు దద్దరిల్లిపోతోంది. గతంలో మా పార్టీకి ప్రతికూల పరిస్థితులున్న ఫిరంగిపురం లాంటి మండలాల్లోనూ విపరీతమైన జనాదరణ లభిస్తోంది. ప్రచారానికి వెళితే అందరూ రోడ్ల పైకి వచ్చి ఆశీర్వదిస్తున్నారు. గుంటూరు తూర్పులో ముస్లిం మైనార్టీలకు ఒక భరోసా ఇవ్వగలిగాం. దీంతో ఈ దఫా అక్కడ 20 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నాం. ఈ విధంగా ఏ నియోజకవర్గం చూసినా వార్ వన్‌సైడ్ లానే ఉంది.

ప్రశ్న: మీ సొంతంగా చేయబోయే కార్యక్రమాలు వివరించండి?

జవాబు: విద్య విషయానికి వస్తే ఇప్పటికే నా సొంత డబ్బుతో తెనాలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాల నెలకొల్పడం జరిగింది. అతి త్వరలో నియోజకవర్గంలోని మిగతా ఆరు అసెంబ్లీ హెడ్‌క్వార్టర్స్‌లలో పాఠశాలలు స్థాపిస్తాం. ఆరు నెలల్లోనే స్థలాలు సేకరించి ఏడాది వ్యవధిలో పాఠశాలల నిర్మాణం పూర్తి చేస్తాం. వాటిల్లో 25 శాతం మందికి పూర్తి ఉచితంగా విద్య, 50 శాతం మందికి నామమాత్రం ఫీజులు, మిగతా 25 శాతం మందికి ఫీజులు కాస్త ఎక్కువ మొత్తంలోనే నిర్ణయిస్తాం. వీటిని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తాం.

ప్రశ్న: జనసేన పొత్తు ఏ విధంగా ఉపయోగపడుతుంది?

జవాబు: జనసేన పార్టీతో పొత్తు మాకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇప్పటికే 80శాతం ఓటు బదిలీ జరిగింది. నేను ఏదో అమెరికా నుంచి వచ్చాను. మళ్లీ వెళ్లిపోతాను... అని కొంతమంది వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులు, నేను ప్రజలకు తెలిసిన వాళ్లం. ఎప్పుడెప్పుడు పోలింగ్ తేదీ వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇంత వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని గతంలో నేను ఎప్పుడూ చూడలేదు. ముఖ్యంగా ప్రజల్లో భయం వచ్చింది. పోస్టల్‌బ్యాలెట్‌లో 90 శాతం ఓట్లు మాకే పడుతున్నాయి.

ప్రశ్న: సీఎం జగన్ ఆరోపణలపై మీ స్పందన ఏమిటి?

జవాబు: జగన్‌కి తన పార్టీ ఓడిపోతుందని అర్థమైపోయింది. అందుకే ఆయన బేల మాటలు పలుకుతున్నాడు. తనని ఎవరో చంపేయబోతున్నారని అంటున్నారు. అధికారులను బదిలీ చేస్తున్నారు... ఈ ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదని మాట్లాడుతున్నారు?

ప్రశ్న: మంగళగిరిలో మీ పార్టీ పరిస్థితి ఈ సారి ఏమిటి?

జవాబు: నారా లోకేశ్ మంగళగిరిలో 40 వేల నుంచి 60 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారు. అక్కడ మాకు, వైసీపీకి మధ్యన 20 శాతం ఓట్ల వ్యత్యాసం ఉంది. ఓటింగ్ శాతం ఎంత ఎక్కువ జరిగితే అంత ఎక్కువ మెజార్టీ వస్తుంది.

ప్రశ్న: వైసీపీ నాయకులు మీపై చేస్తున్న ఆరోపణలపై మీ స్పందన చెప్పండి?

జవాబు: వైసీపీ వాళ్లు నన్ను రాజకీయంగా ఎదుర్కోవడం చేతకాక ఫేక్ ఆడియో, వీడియోలు విడుదల చేసి నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.

ప్రశ్న: రాజకీయాలకు కొత్త అయినా ప్రత్యర్థులను ఎలా కౌంటర్ చేస్తున్నారు?

జవాబు: జగన్ ఏదైనా మాట్లాడాలంటే స్క్రిప్టు కావాలి. నాకు అవసరం లేదు. సమస్యల మీద స్పందించే హృదయం, జ్ఞానం ఉంటే ఎవరికైనా స్క్రిప్టు అవసరం లేదు. పదునైన అస్త్రాలను సంధించ వచ్చు.

ప్రశ్న: ప్రచారంలో ఏ వర్గాలను ఎక్కువగా కలుసుకొంటున్నారు?

జవాబు: నేను ఎక్కడికి వెళ్లినా అట్టడుగు వర్గాలతోనే ఎక్కువగా మాట్లాడుతుంటాను. దాంతో వారి సమస్యలపై నాకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. ఆ తర్వాత వాటి పరిష్కారానికి ఆలోచన చేస్తున్నాను.

ప్రశ్న: ఇప్పటివరకు జరిగిన ప్రచార తీరుని వివరిస్తారా?

జవాబు: 300 గ్రామాల్లో ఇప్పటివరకు పర్యటించి బహిరంగ సభలు పెట్టాను. ఇంకా వెళ్లాల్సిన గ్రామాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఎవరూ తిరగనన్ని గ్రామాలకు వెళ్లాను. చాలా గ్రామాల్లో అయితే 25 ఏళ్లుగా ఎంపీ అభ్యర్థులను చూడలేదని ప్రజలు చెబుతున్నారు. నేను గెలిచిన తర్వాత ప్రతీ గ్రామాన్ని రాబోయే ఐదేళ్లలో ఒకటి రెండుసార్లు సందర్శించి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటాను. ఇళ్లని ఎంత తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చు. వారికి ఎన్ఆర్ఐలను లింకు చేయడం వంటి చర్యలు చేపట్టి సొంత ఇల్లు కలని సాకారం చేస్తాను.

ప్రశ్న: సూపర్‌సిక్స్ హామీలలో ఎక్కువగా ప్రజలు దేనికి స్పందిస్తున్నారు?

జవాబు: పింఛన్ రూ.4 వేలకు పెంచి ఇస్తానని మా అధినేత ఇచ్చిన హామీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ఇది అందరిపై ప్రభావం చూపుతున్నది. అలానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితం, ప్రతీ పిల్లవాడికి చదువుకు రూ.15 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. వీటికి ప్రజలు బాగా ఆకర్షితులయ్యారు.

ప్రశ్న: మీ గెలుపు కోసం కష్టపడుతున్న వారికి మీరు గెలిచాక ఏమి చేస్తారు?

జవాబు: టీడీపీ వాళ్లు ఎవ్వరూ స్వలాభం కోసం చూడరు. ఇది మా పార్టీకి ఉన్న ప్రత్యేకత. ప్రధానంగా వాళ్లు గౌరవాన్ని కోరుకొంటారు. వారి పిల్లలకు సరైన ఉద్యోగాలు రావాలని ఆశిస్తారు. మా గెలుపు కోసం కష్టపడిన వారికి అధికారంలోకి వచ్చాక ఏమి చేయాలనేది ఆలోచిస్తాం.

ప్రశ్న: ఇంత తక్కువ సమయంలో ప్రజల మద్దతు ఎలా పొందారు?

జవాబు: గత కొన్నేళ్ల నుంచి ప్రజలు ధైర్యంగా నిలబడే నాయకుడి కోసం ఎదురు చూస్తున్న సమయంలో నేను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా వచ్చాను. దాంతో వారు నన్ను విపరీతంగా ఆదరిస్తున్నారు. సమస్యల ఊబిలో ఉన్న వాళ్లకు నేను ఒక ఆశాదీపంలా కనిపిస్తుండటం వలనే ఈ రెండు నెలల్లో నాకు ఇంత ప్రజాదరణ రావడానికి కారణంగా ఉంది.

ప్రశ్న: వైసీపీ వాళ్లు మిమ్మల్ని చూసి భయపడటానికి కారణం ఏమిటి?

జవాబు: డబ్బు అనేది నా వద్దనే కాదు ఎవరి వద్దనైనా ఉంటుంది. ఆ మాటకు వస్తే జగన్ వద్ద ఉన్న డబ్బు వేరే వ్యక్తి వద్ద లేదు. నా వద్ద ఉన్న డబ్బు చూసి కాదు.. ..నా క్యారెక్టర్ చూసి వాళ్లు కంగారు పడుతున్నారు.

సగరులకు అన్యాయం చేసిన వైసీపీని ఓడిద్దాం

- టీడీపీ రాష్ట్ర సగర నేతలు



సమావేశంలో పాల్గొన్న టీడీపీ సగర నాయకులు

మంగళగిరి సిటీ, మే 7: సగరులకు తీవ్ర అన్యాయం చేసిన వైసీపీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని టీడీపీ సగర నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళవారం సగర నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సగర నేతలు పందేటి తిరుపతయ్య, కర్నాటి శివసత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సగరులకు ఒరిగిందేమీ లేదన్నారు. సగరుల కుల వృత్తి అయిన భవన నిర్మాణ రంగం పూర్తిగా కుదేలైపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సగరులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, దీనికి కారణం వైసీపీ ప్రభుత్వ విధానాలేనని మండిపడ్డారు. ఇసుక ధరలను విపరీతంగా పెంచడంతోపాటు ఇసుకను బ్లాక్ చేసి నిర్మాణ రంగంలోని శ్రామికులకు ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మెటీరియల్ ధరలు భారీగా పెరగడంతో నిర్మాణ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కనీసం ప్రమాద బీమా చేయించడంలోనూ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదన్నారు. సగర కార్పొరేషన్ ద్వారా కోట్లాది రూపాయలు మంజూరు చేసి ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంద న్నారు. సగరులకు రాజకీయంగా చంద్రబాబు తగిన గుర్తింపు ఇచ్చారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే తమ మద్దతు వుంటుందని, మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థిగా నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా పెమ్మ సాని చంద్రశేఖర్‌లను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సగర నేతలు కగ్గా శ్రీనివాసరావు, నక్కా బాలకోట య్య, గండికోట వీరరాఘవులు, కగ్గా పిచ్చారావు, కఠారి విష్ణుమూర్తి, చేబ్రోలు రవీంద్ర, పందేటి శ్రీనివాసరావు, జంపని వీరశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పనికిమాలినోడు సీఎం జగన్

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



ప్రసంగిస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, వేదికపై ఇండియా కూటమి నేతలు

గుంటూరు, మే 7: రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పనికిమాలినోడు సీఎం జగన్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరులో మంగళవారం జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జగన్ అరాచకాలు భరించలేక తల్లి అమెరికా వెళ్లిపోయింది. సొంత చెల్లెలే నరహంతకుడు జగన్ అని చెబుతున్నారు... తల్లి, చెల్లిని, కుటుంబాన్ని చక్కబెట్టలేనోడు ప్రజల్ని చక్కబెడతాడా ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ రాష్ట్రంలో శాండ్‌మాఫియా, ల్యాండ్ మాఫియా, అవినీతి...అవినీతి అని సాక్షాత్తూ ప్రధాని వ్యాఖ్యానించారంటే ఏమి లేకుండా మాట్లాడరు కదా..అటువంటప్పుడు సీఎం జగన్ అవినీతి పరుడైతే జైల్లో పెట్టాలి. లేకుంటే ముక్కు నేలకురాసి ప్రధాని మోదీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవినీతిపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేయలేదా, కేసీఆర్ కుమార్తె కవితను, జార్ఖండ్ సీఎంను జైల్లో పెట్టలేదా అని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో పదేళ్ళుగా సీఎం జగన్ బెయిల్‌పై బయట ఉన్నాడని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక బెయిల్‌పై పదేళ్ళు బయట ఉన్నవారెవరైనా ఉన్నారా అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ, అమిత్‌షాల అండదండలు లేకండా జగన్ బెయిల్‌పై బయట ఉంటున్నాడా అని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మాటల్లో నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సీఎం జగన్‌ను జైల్లో పెట్టాలని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోనూ వైసీపీ, టీడీపీలో చీలికలు తీసుకొచ్చే కుట్ర బీజేపీ చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వాన్ని మహారాష్ట్రలో స్థాపించినట్లు ఆంధ్రరాష్ట్రంలో స్థాపించుకోవాలని పన్నాగం పన్నుతున్నారని, వారి బీజేపీ సీఎం అభ్యర్థులు కూడా రెడీగా ఉన్నారని పురంధేశ్వరి, సుజనాచౌదరి వంటి వారు సిద్ధంగా ఉన్నారని నారాయణ వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధాని మోదీ పని అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘడీ మాట్లాడుతూ బీజేపీ మత విద్వేషాలు రగిల్చి రాజకీయ ప్రయోజనాలు పొందే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, పలువురు నాయకులున్నారు.

అభివృద్ధికి.. బాటలు

- ఉమ్మడి రాష్ట్రంలోనే తెనాలి అభివృద్ధికి మనోహర్ కృషి
- ముందుచూపుతో కృష్ణా జలాలు
- నాలుగు లైన్ల రహదారి
- కళాక్షేత్రం నిర్మాణం.. పేదలకు వైద్యశాల



తెనాలి అర్బన్, మే7: డివిజన్‌లో కీలకంగా ఉన్న పట్టణం తెనాలి. పట్టణ ప్రజలతో పాటు సమీపంలోని ఎన్నో గ్రామాల ప్రజలు నిత్యం తెనాలితో అనుబంధం కలిగి ఉన్నారు. ఇందుకోసం తగిన మౌలిక వసతులు అవసరం. ఉమ్మడి రాష్ట్రంలోనే దానిని గుర్తించి ఆ సమయంలో తెనాలి శాసనసభ్యులుగా ఉన్న నాదెండ్ల మనోహర్ శాసన సభా స్పీకర్‌గా కూడా పనిచేశారు. 2009 నుంచి 2014 వరకు పదవిలో ఉన్న ఆయన నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన చేరువ చేశారు. ఆయన హయాంలో జరిగిన అభివృద్ధిని ఓ మారు పరికిస్తే..

రూ.94.17 కోట్లతో తెనాలికి కృష్ణాజలాలు

భవిష్యత్‌లో సమస్య రాకుండా స్పీకర్‌గా మనోహర్ తెనాలికి కూడా ఉండేందుకు కృష్ణా జలాల పథకాన్ని మంజూరు చేయించారు. రూ.94.17 కోట్లతో ఈ పథకాన్ని నిర్మించారు. విజయవాడ వద్ద కృష్ణానది నుంచి పైపు లైను వేసి తెనాలిలో 30 మిలియన్ల లీటర్ల నీటిని రోజూ శుద్ధి చేసి ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంగా పట్టణంలో పైపులైన్లు వేసి పలుచోట్ల ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు. కొల్లిపర మండలంలో ప్రతి గ్రామానికి రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు.

రూ.40 కోట్లతో నాలుగు లైన్ల ప్రధాన రహదారి

రూ.40 కోట్లతో నాలుగు లైన్ల రహదారిని మంజూరు చేయించారు. కృష్ణా పశ్చిమ డివిజన్, తూర్పు-నిజాంపట్నం కాల్వల కారణంగా ప్రధాన రహదారి తరచూ కోతకు గురి కావడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెదరావూరు నుంచి వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల వరకు కాల్వలకు ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించి ఫుట్‌పాత్‌లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌తో రహదారిని విస్తరించారు. కానీ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం గుంతల మయమైన రోడ్లపై గుప్పెడు మట్టి వేయలేదు. విజయవాడ రహదారి దారుణంగా తయారైనా పట్టించుకో లేదు.

రూ.7 కోట్లతో రామకృష్ణ కవి కళాక్షేత్రం

సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన పట్టణానికి రూ.7 కోట్లతో తెనాలి కవి రామకృష్ణుని పేరిట టౌన్‌హాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో కళాక్షేత్రం నిర్మించారు. నిత్యం ఇక్కడ సాహిత్య సభలు, రంగస్థల ప్రదర్శనలు జరుపుకునేందుకు అవకాశం ఏర్పడటంతో కళాకారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వైసీపీ పాలనలో కళాక్షేత్రం వైపు కన్నెత్తి చూసేవారు లేకుండా పోయారు.

రూ.10 కోట్లతో తల్లీబిడ్డలకు ప్రత్యేక వైద్యశాల

పేద, మధ్య తరగతి వర్గాలు ఇబ్బందులు పడుతున్న వైనాన్ని గుర్తించిన స్పీకర్ మనోహర్ ప్రధాన ఆసుపత్రికి దీటుగా రూ.10 కోట్లతో మాతా శిశు సంరక్షణ వైద్యశాలను ఏర్పాటు చేయించారు. సాధారణ వైద్యంతో పాటు తల్లి బిడ్డలకు కూడా సేవలు అందేలా ఏర్పాట్లు చేయించారు. దీంతో పట్టణ, సమీప గ్రామాల పేదలు, మధ్య తరగతి ప్రజలకు వైద్య సాయం అందుతోందని చెప్పుకుంటున్నారు. కనబడుతున్న అభివృద్ధితో పాటు కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి వెళ్లడంతో మనోహర్ విజయ అవకాశాలు మెరుగు అయ్యాయి.



జిల్లాకు ముగ్గురు ఎన్నికల వ్యయ పరిశీలకులు

గుంటూరు సిటీ, మే 7: పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల వ్యయం పరిశీలించేందుకు భారత ఎన్నికల సంఘం గుంటూరు జిల్లాకు ముగ్గురు వ్యయపరిశీలకులను నియమించింది. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి మృణాల్ కుమార్ దాస్, తాడికొండ, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాలకు రాధానాథ్ పురోహిత్, ప్రత్తిపాడు, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాలకు యెర్నె వినోద్‌కుమార్ వ్యయ పరిశీలకులుగా నియమితులయ్యారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయాలకు సంబంధించి ఎటువంటి అభ్యర్థనలు, ఫిర్యాదులు ఉన్నా వీరిని సంప్రదించాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

13,735 మంది.. ఓటేశారు

- పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగం

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కలిపి 13,735 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకొన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు 9,424 మంది ఓటు వేశారు. అత్యధికంగా గుంటూరు పశ్చిమలో 1950 మంది ఓటు హక్కు వినియోగించుకొన్నారు. కాగా మూడు రోజుల్లో తాడికొండలో 1546, మంగళగిరిలో 2380, పొన్నూరులో 1725, తెనాలిలో 1950, ప్రత్తిపాడులో 1397, గుంటూరు పశ్చిమలో 2692, గుంటూరు తూర్పులో 2045 మంది ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. చివరి రోజైన బుధవారం మరో 10 వేల మంది వరకు ఓటు వేస్తారని అంచనా. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా చాలామంది పోలీసు సిబ్బంది బుధవారం విజయవాడలో విధులు నిర్వహించడానికి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి 9వ తేదీన అవకాశం కల్పించనున్నారు.



సీఈవో మీనా నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టర్

పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- సీఈవో ఎంకే మీనా ఆదేశాలు

గుంటూరు, మే 7(ఆంధ్రజ్యోతి): పోలింగ్‌కు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన అధికారి ఎంకే మీనా ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతున్న విధానం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఈవీఎంల పంపిణీ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడం, పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరచే స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లు, భద్రత, కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి టీమారావు, యంసీసీ నోడల్ అధికారి వీరాచారి పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate	:	**Lokesh Nara, S/o. Chandrababu Naidu Nara, R/o. D.No.3-781/1, Karakatta, Undavalli, Tadepalli Mandal, Guntur District.**
Name of political party	:	**Telugu Desam Party**
		(Independent candidates should write "Independent" here)
Name of Election	:	**A.P. Legislative Assembly - 2024**
*Name of Constituency	:	**87- Mangalagiri Assembly Constituency**

I, LOKESH NARA, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	NAME OF COURT	CASE NO. AND DATED	STATUS OF CASE(S)	SECTION(S) OF ACTS CONCERNED AND BRIEF DESCRIPTION OF OFFENCE(S)
1	NOT APPLICABLE	F.I.R. No.193/2023 dated 01.09.2023 of Nallajerla P.S.	Under Investigation	Sections 341, 427, 506, 109 r/w Section 34 of Indian Penal Code, 1860. Dishonest intention to create disturbances between two parties.
2	NOT APPLICABLE	F.I.R. No.32/2023 dated 23.02.2023 of Gajula Mandyam P.S.	Under Investigation	Sections 143, 353, 506, 188 r/w Section 149 of Indian Penal Code, 1860. Addressing speech to the gathered public by obstructing public official from performing legitimate duties and threatening with dire consequences.
3	NOT APPLICABLE	F.I.R. No.20/2023 dated 04.02.2023 of Palamaner P.S.	Under Investigation	Sections 341, 188, 290 r/w Section 34 of Indian Penal Code, 1860. Conducting public meeting without permission by using mike, sound system standing atop eicher vehicle on National Highway blocking entire road and movement of general public and free flow of traffic.
4	NOT APPLICABLE	F.I.R No.16/2023 dated 03.02.2023 of Bangarupalem Urban P.S.	Under Investigation	Sections 353, 290, 188, 341 r/w Section 34 of Indian Penal Code, 1860. Roaming in campaigning vehicles by keeping mike and loud speakers without having prior permission, causing annoyance and inconvenience to the general public by disobeying the orders of a public servant.
5	NOT APPLICABLE	F.I.R. No.16/2023 dated 11.02.2023 of S.R. Puram P.S.	Under Investigation	Sections 188, 341, 290 r/w Section 34 of Indian Penal Code, 1860. Conducting meeting without permission; violating orders of superior officers; causing obstruction to free flow of traffic and disturbing public peace.
6	NOT APPLICABLE	F.I.R. No.7/2023 dated 08.02.2023 of Narasingarayanipet P.S.	Case is PT	Sections 188, 341, 290 r/w Section 34 of India Penal Code, 1860. Conducting meeting without permission; violating orders of superior officers; causing obstruction to free flow of traffic and disturbing public peace.
7	NOT APPLICABLE	F.I.R. No.162/2022 dated 28.08.2022 of Amadalavalasa P.S.	Preventive arrest.	Section 151 of Code of Criminal Procedure, 1973 Preventive Arrest to avoid law and order problem in land disputes in Ullasapeta Village, Palasa Mandal.
8	NOT APPLICABLE	F.I.R. No.161/2022 dated 28.08.2022 of Amadalavalasa P.S.	The case is under investigation for examination of some more witnesses.	Sections 341, 188 r/w Section 34 of Indian Penal Code, 1860 Supported people in Ullasapeta Village, Palasa Mandal and involved in disputes and created law and order problem.
9	NOT APPLICABLE	F.I.R. No.75/2022, dated 17.04.2022 of Kalyanadurgam P.S.	Under Investigation	Section 153a r/w Section 34 of Indian Penal Code, 1860. Social media post in Twitter regarding the death of a girl child during the road show held by Minister for Women & Child Welfare Smt.K.V.Ushasri Charan and provoked public.
10	Hon'ble Court of the Special Judge for SPE & ACB Cases -cum-Additional Metropolitan SessionsJudge, Vijayawada	F.I.R. No.16/2022, dated 09.05.2022 of CID Police Station, A.P., Amaravathi, Mangalagiri	Chargesheet filed on 08.02.2024.	Sections 120(B), 420, 34, 35, 36, 37, 166, 167 and 217 of Indian Penal Code, 1860 and Section 13(2) r/w Section 13(1)(a) of Prevention of Corruption Act, 1988 . Conspiracy while designing the Master Plan for the AP Capital region and the capital city and the alignment of the Inner Ring Road and its connected arterial roads to cause wrongful gain to certain persons.
11	NOT APPLICABLE	F.I.R. No.665/2021, dated 09.09.2021 of Krishna Lanka P.S.	Under Investigation	Section 341, 186, 269 r/w. 34 of Indian Penal Code, 1860. Blocking National Highway at Varadhi Junction resulting in traffic congestion on the National Highway.
12	NOT APPLICABLE	F.I.R. No.651/2021, dated 20.10.2021 Mangalagiri Rural P.S.	Under Investigation	Sections 147, 148, 307, 332, 427, 323, 324, 342, r/w Section 149 of Indian Penal Code, 1860; Section 3(1)(r), 3(1)(s) of SC & ST Prevention of Atrocities Act, 1989. Caught hold of the complainant and questioned about the identity of the complainant.
13	NOT APPLICABLE	F.I.R. No.448/2021, dated 16.08.2021 of Old Guntur P.S.	Under Investigation	Sections 341, 353, 147 r/w Section 149, 120(B) of Indian Penal Code, 1860. Several persons belonging to Telugu Desam Party formed into unlawful assembly, standing on the road and obstructed free flow of traffic, gave slogans against Andhra Pradesh Government, resisted and obstructed duties of police.
14	NOT APPLICABLE	F.I.R. No.447/2021, dated 16.08.2021 of Old Guntur P.S.	Preventive Arrest (Closed)	Section 151 of the Code of Criminal Procedure, 1973. Preventive Arrest to control untoward incidents.
15	NOT APPLICABLE	F.I.R. No.111/2021, dated 30.04.2021 of D.Hirehal P.S.	Under Investigation	Sections 153(A), 505, 506 of Indian Penal Code, 1860. Tweet on social media platform twitter pointing out the failure of Rayadurgam MLA Kapu Ramachandra Reddy.
16	NOT APPLICABLE	F.I.R. No.511/2020, dated 30.05.2020, Nandigama P.S.	The involvement of A2 i.e., Nara Lokesh has not been established during investigation	Sections 188, 270 of Indian Penal Code, 1860 and Section 3 of Epidemic Diseases Act, 1897. Violated Covid-19 guidelines by not maintaining social /physical distance and shouting slogans.
17	NOT APPLICABLE	F.I.R. No.236/2020, dated 26.10.2020 of Akividu P.S.	Under Investigation	Section 279 of Indian Penal Code, 1860; Section 184 Motor Vehicle Act, 1988; Section 51(a) of Disaster Management Act, 2005 and Section 3 of Epidemic Diseases Act, 1897. Driving tractor in contravention to the provisions of Motor Vehicle Act, 1988 and without following social distancing norms issued during Covid-19 period.
18	I Additional Junior Civil Judge -cum- I Additional Metropolitan Magistrate, Vijayawada	C.C.No.1658/2021	Quashedvide Judgment dated 02.12.2022 in Crl.P.No.9552 of 2022.	Section 188 r/w Section 34 of Indian Penal Code, 1860 and Section 3 of Epidemic Diseases Act, 1897. Gathering and holding press meet in an area during Covid-19 period where public gatherings were prohibited.
19	NOT APPLICABLE	F.I.R.No.23/2020, dated 08.01.2020 of Patamata P.S.	Action Dropped on 08.01.2020	Section 151 of Code of Criminal Procedure, 1973. Preventive Arrest
20	NOT APPLICABLE	F.I.R.No.9/2020, dated 07.01.2020 of Krishna Lanka P.S.	Action Dropped on 07.01.2020	Section 151 of Code of Criminal Procedure, 1973. Preventive arrest to avoid any untoward incident and to prevent from committing any cognizable offence.
21	II ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE , GUDIVADA.	C.C.No.738 /2019	Name of Sri.Nara Lokesh was deleted after investigation and the case was acquitted on 14.08.2023	Section 153, 505 (2), 120b of Indian Penal Code, 1860. Social Media post by Unknown TDP activists criticizing C.M. Jagan Mohan Reddy and Minister for Water Resource K.Anil Kumar Yadav thereby causing anguish to the YSRCP party activists.

తరువాయి III వ పేజీలో

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతా

● ప్రత్తిపాడు ఎన్డీఏ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు



ప్రచారంలో భాగంగా డప్పు కొడుతున్న బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మే 7: ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇస్తే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎన్డీఏ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన రూరల్ మండలపరిధిలోని తురకపాలెం, చిన్నపలకలూరు. పెద పలకలూరు ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేపట్టక పోవడం దారుణమన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కల్పించ లేని అసమర్థ ప్రభుత్వమని మండిపడ్డారు. ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు పెరిగిన కరెంటు బిల్లులతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే స్థానిక సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

కాకుమాను మండలంలో ప్రచారం

కాకుమాను, మే 7: మండలపరిధిలోని తెలగాయపాలెం, బోడిపాలెం, కోతివా నిపాలెం గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చిల్లో ప్రార్థ నలు అనంతరం గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోసం చూస్తున్నారన్నారు. గడచిన ఐదేళ్లలో అభివృద్ధికి ఏపీ ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కక్షలు, వేధింపులతో జగన్ కాలం వృధా చేశారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులు అయిన పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో నిరుద్యోగ యువత ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, కొల్లా వీరయ్య చౌదరి, వేణుగోపాలరావు, చెన్నుపాటి రామకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

లోకేశ్, పెమ్మసాని గెలుపు కోసం ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

మంగళగిరి, మే 7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున పోటీ చేస్తున్న మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పట్టణంలోని 27, 29 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన నేతలు ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల తాలూకా కరపత్రాలను పంపిణీ చేశారు. లోకేశ్, చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మాజీ కౌన్సిలరు మన్నెం అరుణ కుమారి, టీడీపీ నేతలు మన్నెం శ్రీనివాసరావు, రాయపాటి వెంకటేశ్వరరావు, రాయన శ్రీనివాసరావు, పోతినేని వెంకటేశ్వరరావు, పోతినేని మోహనరావు, కరీముల్లా, సుభానీ తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో టీడీపీ శ్రేణుల ప్రచారం



కుంచనపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

తాడేపల్లి, మే 7: ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు నేతృత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నారా లోకేశ్, ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్‌లను గెలిపించాలంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని జగన్ జైలుకు వెళ్లడం తథ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు అమరా సుబ్బారావు అన్నారు. ప్రచారంలో గ్రామ అధ్యక్షుడు కానుగోలు కోటేశ్వరరావు, దాసెట్టి అరుణ, జనసేన గ్రామ అధ్యక్షుడు మేకల రాజా తదితరులు పాల్గొన్నారు.

నేడు తాడేపల్లికి రానున్న సీతారాం ఏచూరి

తాడేపల్లి టౌన్, మే 7: ఇండియా కూటమి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్, ఎంపీ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ల విజయాన్ని కాంక్షిస్తూ తాడేపల్లి పట్టణంలోని కృష్ణుడి సెంటర్లో బుధవారం సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె మస్తాన్‌వలి, సీపీఎం సీనియర్ నాయకులు పి.మధు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, అభ్యర్థులు జొన్నా శివశంకర్, జంగాల అజయ్‌కుమార్, ఇండియా కూటమి నేతలు పాల్గొంటారు.

కాపులంతా ఏకమై జొన్నాను గెలిపించాలి

మంగళగిరి, మే 7: నియోజకవర్గంలోని కాపు సామాజిక వర్గమంతా ఏకమై ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న మంగళగిరి సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావును గెలిపించాలని కాపు జాగృతి, కాపు జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. జొన్నాకు మద్దతుగా కాపు జాగృతి, కాపు జేఏసీ నేతలు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాపు నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, కంకణాల శంకర్, చిట్టెం అవినాష్, కఠారి శ్రీనివాసరావు, అంకం కోటేశ్వరరావులను మర్యాద పూర్వకంగా కలిసి శివశంకరరావు గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు జాగృతి జిల్లా కార్యదర్శి జొన్నా రాజేష్, నేతలు దుర్గామల్లేశ్వరరావు, తాటికొండ వాసు, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజలకు సంక్షేమ పాలన అందించాలని నిరంతరం పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమేనని, ఇండియా కూటమి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌ను, సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని కోరుతూ సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేసే పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని జొన్నా శివశంకర్ అన్నారు. ప్రచారంలో సీపీఎం నేతలు ఏపూరి గోపాలరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ముత్యాలరావు, అమ్మిశెట్టి రంగారావు, కాజ వెంకటేశ్వరరావు, గోపిరెడ్డి, కాంగ్రెస్ నేత సలీం తదితరులు పాల్గొన్నారు. డోలాస్‌నగర్, ప్రకాష్‌నగర్, నులకపేటలో జొన్నా శివశంకర్, జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ శ్రేణులు ప్రచారం నిర్వహించారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం

● బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



సమావేశంలో పాల్గొన్న కేసన శంకరరావు, అన్నవరపు నాగేశ్వరరావు తదితరులు

తాడికొండ, మే 7: తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. ఎస్సీలపై అట్రాసిటీ కేసులు పెట్టించిన ఘనుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడన్నారు. ఇసుక, మట్టి, మైనింగ్, మద్యం మాఫియా వేల కోట్లు దోచుకున్నారన్నారు. సంక్షేమపథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబీలోకి నెట్టారన్నారు. బీసీ సామాజిక వర్గాలకు ఎమ్మెల్సీలు ఇస్తానని పాదయాత్రలో చెప్పి మాటతప్పారన్నారు. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, నెలకు రూ.4 వేలు పెన్షన్ పథకం అమలు చేస్తామన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుంచి రక్షణ కోసం ప్రత్యే రక్షణ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికను కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయింపులు చేస్తామన్నారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యా పథకాలు తిరిగి తెస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేసి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర సంఘం కార్యదర్శి అన్నవరపు నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ దమ్మాటి సీతామహాలక్ష్మి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నీలాల కృష్ణారావు, సీనియర్ నాయకులు ఎద్దూరి హనుమంతరావు, ఎంపీటీసీ తాటి తులసీరామ్, బీసీ నాయకులు ముక్కెర శ్రీను, కొల్లికొండ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నూతక్కి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధం

● ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు



సమావేశంలో మాట్లాడుతున్న కట్టెపోగు బసవరావు

మంగళగిరి, మే 7: దళితులపై దమనకాండ సాగించిన జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దళితులంతా సిద్ధంగా ఉన్నారని ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు అన్నారు. మంగళగిరిలోని అమరావతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ పాలనలో మునుపెన్నడూ లేనివిధంగా దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. ఎస్సీ కమిషన్ సభ్యుడిగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రయత్నం చేస్తున్న సందర్భంలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డుపడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలను అనేక మార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించినా అవమానాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సీఎం పరిసరాలకు కూడా రానివ్వకుండా తీవ్ర మనోవేదనకు గురిచేశారని వాపోయారు. ఎస్సీ కమిషన్ సభ్యుడి పరిస్థితే ఆ విధంగా ఉంటే సామాన్య దళితులను ఏ విధంగా గౌరవిస్తారో అర్థం చేసుకోవాలన్నారు. దళితులకు సరైన గుర్తింపు, గౌరవం లేనప్పుడు వైసీపీలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. దళితులకు న్యాయం చేయలేకపోయాననే బాధతోనే తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. దళితులంతా టీడీపీ కూటమికి అండగా నిలవాలని, మంగళగిరిలో నారా లోకేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పులి ప్రభుదాసు, రావూరి సుధీర్, గోచిపాత కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి చెక్ పోస్టు వద్ద ఎస్పీ వాహనం తనిఖీ



తాడేపల్లి చెక్‌పోస్టు వద్ద ఎస్పీ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

గుంటూరు, మే 7 : జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే ప్రక్రియలో భాగంగా మంగళవారం ఎస్పీ తుషార్‌డూడీ వాహనాన్ని తాడేపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ప్రకారం పోలీసు అధికారులు నడుచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వాహన తనిఖీలలో పాల్గొన్నారు.

దళితులను వంచించిన జగన్‌కు బుద్ధి చెబుదాం

● మాల సంఘాల జేఏసీ కన్వీనర్ మల్లెల వెంకట్రావు



మాలల సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వెంకట్రావు తదితరులు

మంగళగిరి, మే 7: దళిత హక్కులను, పథకాలను నిర్వీర్యం చేసి దళితులను దారుణంగా వంచించిన జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మాల సంఘాల జేఏసీ కన్వీనర్, పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. మంగ ళగిరి ఐబీఎస్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడా రు. జగన్ దళితులను మోసగించిన విధానాలను ప్రజ లకు తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 40 మాల సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల పదో తేదీన మంగళగిరి బైపాస్ రోడ్డులని బోగి ఎస్టేట్స్‌లో మాలల సింహగర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం దళితులపై కపట ప్రేమ కనబరుస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మంగళగిరి నియోజకవర్గంలో దళితుల అభ్యున్నతి జరగాలంటే నారా లోకేశ్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాలల సింహగర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం రామారావు, అంటరానితనం నిర్మూలన పోరాటసమితి జాతీయ అధ్యక్షుడు జీ చార్వాకుడు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్లఅరుణ్ కుమార్, దళిత మహాసభ అధ్యక్షుడు కొండవీటి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శిడిమాను మహోత్సవం

వట్టిచెరుకూరు, మే 7: మండల పరిధి అనంతవరప్పాడు గ్రామ దేవతలలుగా కొలుచుకునే పోలేరమ్మ అద్దంకమ్మ అమ్మవార్ల తిరునాళ్ళ మహోత్సవంలో ప్రధాన ఘట్టమైన శిడిమాను ఊరేగింపు మంగళవారం సాయంత్రం వైభవంగా సాగింది. శిడిమాను ఊరేగింపు అమ్మవార్ల ఆలయం నుంచి కనకతప్పెట్లతో గ్రామంలో ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శిడిమాను ఊరేగింపు ప్రారంభదశలో ఉరుములతో కూడిన వర్షం కొద్దిసేపు ఆటంకం కలిగించినప్పటికి శిడిమాను ఊరేగింపు యధావిధిగా కొనసాగింది.

మాకు ఓటు హక్కు కల్పించండి

● ఎన్నికల అధికారి వద్ద ఉద్యోగుల ఆందోళన
● ఉద్యోగులను పోలీసులచే గెంటివేయించిన ఆర్‌వో
● ఓటు వేసే వెళ్తామని భీష్మించికూర్చున్న ఉద్యోగులు
● నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ



ఆర్‌వో గంగరాజుతో ఓట్లు గురించి మాట్లాడుతున్న ఉద్యోగులు

తాడికొండ, మే 7: మాకు ఓటు హక్కు కల్పించండి మహాప్రభో అంటు తాడికొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం గంగరాజు వద్ద ఉద్యోగులు ఆందోళనకు దిగారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవటానికి పోలింగ్ కేంద్రాలకు ఇతర జిల్లాలను, నియోకవర్గాల నుంచి తరలివచ్చారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ 11 గంటలకు ప్రారంభమైంది. ఇతర జిల్లాల్లో, నియోజకవర్గాల్లో పనిచేసే ఉద్యోగులు ఉదయం 9 గంటలకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ముందు ఓట్లు ఉన్నాయని చెప్పిన ఎన్నికల సిబ్బంది సాయంత్రం 5 గంటలకు ఓటు లేవని మీమీ నియోజకవర్గాలు, పనిచేసే చోటే ఓట్లు వేసుకోవాలని ఆర్‌వో చావు కబురు చల్లాగా చెప్పటంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్ర 4 గంటల నుంచి వర్షం పడుతున్నా.. ఉద్యోగులు వర్షంలోనే నిలబడి ఓటు కోసం అభ్యర్థించారు. పోస్టల్ ఓటుపై అవగాహన కల్పించడంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పూర్తిగా విఫలమయ్యారని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకానొక సందర్భంలో ఉద్యోగులను పోలీసులతో బయటకు గెటించివేయించారు. దీంతో ఉద్యోగులు తీవ్ర అందోళనలు వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు నియోజకవర్గంలో ఉద్యోగం నిర్వహించే వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటు లేదని చెప్పటంతో ఉద్యోగులకు ఏమి చేయాలో తెలియక మిన్నకుండిపోయారు. మా ఓటును ఎక్కడికి వెళ్లి వినియోగించుకోవాలో చెప్పాలని ఆర్‌వోపై మండిపడ్డారు. ఫారం-12 తీసుకొని ఓటు ఇవ్వాలని ఉద్యోగులు అడిగినా ఓటు ఇవ్వటానికి లేదని.. మీరు పనిచేసే చోటకే బ్యాలెట్‌ను పంపామని.. అక్కడికే వెళ్లి ఓటు వేసుకోవాలని ఆర్‌వో చెప్పటంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాలెట్ ఓటుపై ఎన్నికల అధికారికి పూర్తిగా అవగాహన లేదని.. పొంతనలేని సమాధానాలు చెప్త దురుసుగా మాట్లాడుతున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలు కూడా అందుబాటులో ఉంచలేదని.. ఓటు కోసం మూడు నియోజకవర్గాలు తిరిగి తిరిగి ఇక్కడికి వస్తే ఇక్కడ ఓటు లేదంటే మేము ఎక్కడికి వెళ్లి ఓటు వేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఉద్యోగులు చెప్తున్న సమస్యలపై వివరణ అడగటానికి ప్రయత్నించినప్పటికీ ఎన్నికల సిబ్బంది పట్టీనట్టనట్లు వ్యవహరించారు. మీడియా ప్రతినిధులను పోలింగ్ కేంద్రాల వద్దకు రాకుండా అడ్డకున్నారు. ఫోటోలు, వీడియోలు తీయటానికి వీల్లేదని మీడియాను ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. ఉద్యోగులు ఓటు వేసే వెళ్తామని బీష్మించుకొని కూర్చోవటంతో.. కలెక్టర్‌ను సంప్రదించగా గుంటూరు జిల్లాలో పనిచేసే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలని అదేశాలు జారీ చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

● భద్రతా ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు



గొడవర్రులోని పోలింగ్ కేంద్రం వద్ద స్థానికులతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడీ, ట్రైనీ ఐపీఎస్ మనోజ్ హెగ్డే

గుంటూరు, మే 7: జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎస్పీ తుషార్‌డూడీ పరిశీలించారు. తెనాలి సబ్‌డివిజన్‌లోని చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో పొన్నూరు నియోజకవర్గ సమస్యాత్మక గ్రామాలైన గుండవరం, గొడవర్రులలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గపరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన గుండవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, గొడవర్రు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో పర్యటించి అక్కడ ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలను, బందోబస్తుకు సంబంధించి ట్రైనీ ఐపీఎస్ అధికారి, చేబ్రోలు ఎస్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అంతేకాకుండా వేసవి కాలం కనుక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల సమయంలో ఈ పోలింగ్ కేంద్రంలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని పోలింగ్ రోజు ముందస్తుగా పోలీసు వారు తీసుకునే చర్యలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సీ-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112లకు లేదా దగ్గరలోని సంబంధిత పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి మనోజ్ హెగ్డే, చేబ్రోలు ఎస్‌ఐ మహేష్ ఇతర ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.

నగరంలోని పలు కేంద్రాలపరిశీలన

పశ్చిమ పరిధిలోని వెస్ట్ సబ్ డివిజన్ నగరంపాలెం పోలీసుస్టేషన్ పరిధిలోని ఏటీ అగ్రహారంలో ఉన్న ఎస్‌కేబీఎం స్కూల్లోని పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఎలక్షన్ సందర్భంగా తీసుకోవలసిన బందోబస్తును, ఏర్పాట్లను వెస్ట్ ఎలక్షన్ పోలీసు నోడల్ అధికారి, నగరంపాలెం సీఐ మధుసూదనరావుతో కలిసి పరిశీలించారు.

ప్రత్తిపాడు పరిధిలోని సమస్యాత్మక కేంద్రాల పరిశీలన

ప్రత్తిపాడు నియోజకవర్గం సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని నల్లపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు అయిన నగరాలులో ఉన్న నవీన విద్యానికేతన్ స్కూల్, గోరంట్ల మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌ను ఎస్పీ సందర్శించారు. అక్కడ ఎలక్షన్ సందర్భంగా తీసుకోవలసిన బందోబస్తు, భద్రత ఏర్పాట్లను సౌత్ సబ్‌డివిజన్ డీఎస్పీ మహబూబ్ బాషాతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. నల్లపాడు సీఐ నరేష్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌వీఆర్‌అండ్‌జేసీ విద్యార్థులకు నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు



స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులతో రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు(విద్య), మే 7: స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజనీరింగ్ విద్యార్థులకు నార్త్ సౌత్ ఫౌండేషన్(యూఎస్‌ఏ) ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 62 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున రూ.15,50,000 చెక్కులను తమ కళాశాల విద్యార్థులకు స్కాలర్ షిప్ రూపంలో అందించినట్లు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో తొలి దశలో 44 మంది విద్యార్థులకు రెండో దశలో 62 మంది విద్యార్థులకు మొత్తం 106 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం 26 లక్షల 50 వేల రూపాయల స్కాలర్ షిప్ చెక్కులను అందిస్తామని నార్త్ సౌత్ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ అచ్యుత బాబు, నార్త్ సౌత్ ఫౌండేషన్ విజయవాడ చాప్టర్ కో ఆర్డినేటర్ సూరపనేని వెంకట రత్నం, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలి.. వాన బీభత్సం

● చిరిగిపోయిన ఫ్లెక్సీలు... తెగి పడిన విద్యుత్ తీగెలు
● పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
● ఆందోళనలో మొక్కజొన్న రైతులు



మంచికలపూడిలో కళ్లంలోని మొక్కజొన్న గింజలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్న రైతులు

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): నడి వేసవిలో జిల్లాలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. మధ్యాహ్నం 3.30 గంటల సమయం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. చల్లటి ఈదురు గాలులు బలంగా వీచాయి. సాయంత్రం 5 గంటల సమయం తర్వాత చిరుజల్లులతో వర్షం కురవడం ప్రారంభమై కాసేపటికి పెద్దదైంది. తిరిగి రాత్రి 9గంటల నుంచి ఈదురు గాలులు వీచడం ప్రారంభించాయి. దీంతో గుంటూరు నగరంలో పలుచోట్ల విద్యుత్ తీగెలు తెగి కింద పడ్డాయి. అలానే చెట్ల కొమ్మలు, రోడ్లపై ఏర్పాటు చేసిన భారీ ఫెక్సీలు ఊడి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లింది. అయితే కొన్ని రోజుల నుంచి భానుడి ప్రతాపంతో సెగలు గక్కుతున్న వాతావరణం చల్లటి గాలుల వల్ల చల్లబడింది. ప్రజలు కాస్తంత ఊపిరి పీల్చుకొన్నారు. అయితే ఇంకా రోహిణీ కార్తె రాలేదని, ఈ నేపథ్యంలో బుధ/గురువారంల నుంచే ఉష్ణోగ్రత తారాస్థాయికి చేరుకోవచ్చని ఆందోళన చెందుతున్నారు.

దుగ్గిరాల, మే 7: ఆకాశంలో ఉరుములు, మెరుపులతో మేఘాలు ఒక్కసారిగా కమ్ముకు వస్తుండటంతో రైతులు తమ మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు పొలాలకు పరుగులు తీశారు. రెండ్రోజులుగా వాతావరణశాఖ, విపత్తులశాఖ హెచ్చరికలతో ఏ క్షణంలో వర్షం ముంచెత్తుతుందోనని కంటిమీద కునుకులేకుండా గడుపుతున్న రైతులకు మంగళవారం సాయంత్రం చిరుజల్లులతో మరింత ఆందోళనకు గురయ్యారు. మొక్కజొన్న పంట కోసి, కల్లాల్లోనే రైతులు ఆరబెట్టుకుంటున్నారు. మరికొందరు హడావిడిగా యంత్రాలతో కోతకోసి పట్టాలుపై పోసుకుంటున్నారు. ఇంకొందరు మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌లలో గోతాములలో నింపి ఇండ్లకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ వర్షానికి దెబ్బతింటుందోనని, అన్నదాతలో ఆందోళనతో కూడిన హడావిడే కనిపించింది. మరో వారం రోజులు వర్షం లేకుండా ఉంటే పంట ఇంటికి చేర్చుకుంటామని రైతులు చెబుతున్నారు. ధరకూడా క్వింటాల్‌కు రూ.2100 వరకూ పలుకుతుండటంతో రైతుల్లో ఆనందం వర్షం భయంతో ఆవిరౌతోంది.



దుగ్గిరాలలో మొక్కజొన్న కండెలపై పట్టాలు కప్పుతున్న అన్నదాతలు

నేడు బ్రాహ్మణి పర్యటన

మంగళగిరి సిటీ, మే 7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి నారా లోకేశ్ విజయాన్ని కాంక్షిస్తూ నారా బ్రాహ్మణి బుధవారం మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సాయంత్రం 6:15 గంటలకు దుగ్గిరాల మండలం ఈమని గ్రామపరిధిలోని నల్లమేకలవారిపాలెంలో గోపయ్య స్వామి సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లిని దర్శించుకుంటారు. 7గంటలకు మంగళగిరి పట్టణంలోని 26వ వార్డులో హనీషా ఖాదరి దర్గాను సందర్శిస్తారు. 7:30 గంటలకు 24వ వార్డులోని మునుసుబు గారి రైస్ మిల్లులో పద్మశాలీ ఆత్మీయ సమావేశం, రాత్రి 8:10 గంటలకు 15వ వార్డు తెలుగు బాప్టిస్టు చర్చిలో జరిగే ప్రార్థనల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

లోకేశ్ కుటుంబసభ్యుల ప్రచారం

నారా లోకేశ్ కుటుంబసభ్యులు బుధవారం ఉదయం 7:30 గంటలకు తాడేపల్లి పట్టణం పోలకంపాడులో పర్యటిస్తారు. సాయంత్రం 5 గంటలకు దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

నేడు మంగళగిరిలో పెమ్మసాని రోడ్‌షో

ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం మంగళగిరిలో రోడ్‌షో నిర్వహించనున్నారు. సాయంత్రం 4గంటలకు కొత్తపేట ఒకటో వార్డు నుంచి ప్రారంభమై శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం, ద్వారకానగర్ మీదుగా ఆత్మకూరు, చినకాకాని గ్రామాల్లో రోడ్‌షో కార్యక్రమం జరుగనుంది.

తుళ్లూరులో టీడీపీ శ్రేణులు విస్తృత ప్రచారం



తుళ్లూరు టీడీపీ ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రాజధాని మహిళలు

తుళ్లూరు, మే 7: తుళ్లూరులో టీడీపీ శ్రేణులు జనసేన, బీజేపీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం విస్తృతంగా రెండో విడత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. అమరావతి రాజధానిని కాపాడుకోవటానికి రాజధాని ప్రజలు సైనికుల్లా పని చేయాలని టీడీపీ నేతలు కోరారు. తాడికొండ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు దామినేని శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు కాటా అప్పారావు, మండల యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్, బండ్ల పట్టయ్య, జొన్నలగడ్డ కిరణ్, అధిక సంఖ్యలో రాజధాని మహిళలు, మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతిమయంగా వైసీపీ ప్రభుత్వం



సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ శ్రేణులు

తాడికొండ, మే 7: అవినీతిమయంగా వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు పని చేసిందని తాడికొండ నియోకవర్గ బీజేపీ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం తాడికొండ మండలం గిరికపాడు గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్‌డీఏ కూటమి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై పన్నుల భారాన్ని మోపీ వెన్నుపోటు పొడిచారని అన్నారు. కరెంటు ఛార్జీలు పది సార్లు పెంచి ప్రజలపై రూ.75 వేల కోట్ల భారం పెట్టరన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.15 వేల కోట్ల అవినీతికి స్కెచ్ వేశారన్నారు. ఎన్‌ఎఫ్‌డీసీ, ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ పథకాల నిధులను పక్కదారి మళ్లించి ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆర్థిక మూలాలను ధ్వంసం చేశారన్నారు. మహిళలు అక్రమ రవాణాలో ఏపీ మూడో స్థానంలో ఉన్నదన్నారు. ప్రధాన మంత్రి పోషణ నిధులను జగనన్న గోరుముద్దగా మార్చి పిల్లలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

423 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, మే 7: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 423 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.13,011 గరిష్ఠధర రూ.14,285, మోడల్‌ధర రూ.13,900 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.13,011, గరిష్ఠధర రూ.14,900, మోడల్‌ధర రూ.13,900 పలికాయి.

వైసీపీని వీడి టీడీపీలోకి భారీ చేరికలు



పార్టీలో చేరిన వారితో బూర్ల రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), మే 7: నగర పరిధిలోని 41వ డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలోని సుమారు 300 మైనార్టీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో స్థానికంగా ఉన్న సమస్యలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సామాన్య ప్రజలని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టనని హెచ్చరించారు. ప్రతి పేద కుటుంబానికి తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 41 డివిజన్ కార్పొరేటర్ సిత్మ పద్మజ, ఐటీడీపీ నాయకులు పంచుమర్తి శేషు తదితరులు పాల్గొన్నారు.

7వ పేజీ తరువాయి

22	NOT APPLICABLE	F.I.R. No.222/2019, dated 21.08.2019 of Tiruvuru P.S.	Charge sheet is filed on 14.05. 2021. The name of Sri Nara Lokesh was deleted from accused list.	Section 505(2), 153, 120b r/w. 34 of Indian Penal Code, 1860. Social Media post by the Sympathizers of Telugu Desam Party criticizing Poluboyina Anil Kumar Yadav.
23	NOT APPLICABLE	F.I.R. No.156/2019, dated 21.08.2019 of A. Konduru P.S.	Under Investigation	Section 120B, 153, 505 (2), r/w. 34 of Indian Penal Code, 1860. Social media post by TDP activists, hurting feelings of people belonging to yadava community.

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & (s) Date(s) & Order	Description of Offence(s) & punishment imposed	Maximum punishment imposed
	Nil	Nil	Nil

Sd/- Nara Lokesh, Candidate of Telugu Desam Party, 87- Mangalagiri Assembly Constituency

దుగ్గిరాల మండలం కేఆర్‌కొండూరు శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం చేబ్రోలు గ్రామస్థులు చిన్నంశెట్టి పోతు రాజు, పార్వతిలు రూ.లక్ష వెయ్యినూటపదహారు అందించారు. ఈవో డీసీహెచ్ వెంకటరెడ్డి, అర్చకులు తారక్‌నాథ్‌శర్మ చేతుల మీదుగా అమ్మ వారి చిత్రపటాన్ని దాతలకు అందించారు. **(దుగ్గిరాల)**



త్వరలో రాష్ట్రం వదలి పారిపోబోతున్న వైసీపీ దొంగలు

- ప్రజలు అడిగే ప్రశ్నలకు నోరెళ్లబెడుతున్న తీరు
- పేరేచర్లలో కూటమి ర్యాలీలో శ్రావణకుమార్

మేడికొండూరు, మే 7: సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రాన్ని ఇప్పటివరకు దోచుకున్న వైసీపీ దొంగలు రాష్ట్రం విడిచిపోబోతున్నారని తాడికొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణకుమార్ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని పేరేచర్లలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణకుమార్ మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చే వైసీపీ నాయకులు ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నోరెళ్లబెడుతున్నారని, ఓడిపోతున్నామని తెలిసి వైసీపీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని అన్నారు. వైసీపీతో విసిగిపోయిన ప్రజలు టీడీపీ బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి ఇస్తున్నామని వైసీపీ నాయకులు చెబుతున్నా చాలా మందికి అవి అందడం లేదని, ఈ విషయాన్ని ఓట్లు అడగడానికి వచ్చిన వైసీపీ నాయకులను ప్రజల ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం మరోసారి అధికారంలోకి వస్తే జగన్మోహన్‌రెడ్డి ఏం చేస్తాడోనని ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిటింగ్ యాక్టును రద్దు చేస్తామని అన్నారు. కూల్చివేతతో మొదలుపెట్టిన వైసీపీ పాలన కూల్చివేతలతోనే ముగిసిందని ఎద్దేవ చేశారు. వైసీపి పరిపాలనలో అభివృద్ధి సున్నా, దోపిడీ వందశాతం అని సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్రమోదీ చెప్పింది అక్షరాల సత్యమని కొనియాడారు. కూటమి అధికారంలోకి వస్తే అమరావతి రాజధానిగా వెలుగొందుతుందని, పోలవరం పూర్తవుతుందని, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలు అవుతాయని అన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తీసుకువచ్చిన మేనిఫెస్టోతో ప్రజలకు ప్రజలకు మేలు జరుగుతుందని, సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు వరంగా మారతాయని చెప్పారు.



పేరేచర్లలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతున్న తెనాలి శ్రావణకుమార్

ఈ కార్యక్రమంలో తాడికొండ జనసేన ఇన్‌చార్జి బేతపూడి విజయ శేఖర్, పేరేచర్ల సర్పంచ్ దేవర కొండ రాజ్‌కుమార్, జడ్పీటీసీ మాజీ సభ్యులు పాములపాటి శివన్నారాయణ, గుంటుపల్లి సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యుడు సురేష్, మండల జనసేన అధ్యక్షులు రాచర్ల నాగబాబు, వేరేచర్ల మాజీ సర్పంచ్ చిట్టినేని శ్యాంసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండు టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ముప్పు

- రద్దు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు టీడీపీ ధర్నా.. వినతిపత్రం సమర్పణ

తుళ్లూరు, మే 7: సీఎం జగన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ముప్పు ఏర్పడిందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్‌ఐ (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్)కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు జిల్లా నాయకులు చిలుకూరి వెంక టరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి ఇప్పటికే ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టారన్నారు. ప్రజల ఆస్తులను తనాఖా పెట్టే ప్రయత్నంలో భాగంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చాడన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయడానికి చంద్రబాబు నాయుడు రెండో సంతకం పెడతారన్నారు. వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులకు గ్యారంటీ ఉండదన్నారు. ప్రజావ్యతిరేక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను చింపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, తెలుగుయువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, నియోజకవర్గ తెలుగురైతు ఉపాధ్యక్షుడు పాలకాయల అర్జున రావు, నాయకులు కాటా అప్పారావు, కొమ్మినేని కోటేశ్వరావు, కట్టా నరసింహారావు, గిరిజాల శ్రీనివాసరావు, సవరం వీరయ్య, తరిగోపుల సాంబశివరావు, బండ్ల సూరిబాబు, షైనేని గిరిజా, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుళ్లూరులో ఆర్‌ఐకి వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

దుగ్గిరాల, మే 7: రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన భూయాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలంటూ టీడీపీ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. అనంతరం మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ తాతలు, తండ్రులు, ముత్తాల ద్వారా సంక్రమించిన ఆస్తి హక్కును ప్రస్తుతం భూహక్కు చట్టం ద్వారా సులువుగా అన్యాక్రాంతమయ్యే అవకాశం ఉందని ప్రజల్లోనూ, రైతుల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని, కోర్టుల పాత్ర లేకుండా చేయాలనుకోవడం, అన్యాయం జరిగిన రైతులు, ప్రజలు అధికారుల అనుమతి లేకుండా కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా పోతుందని, తక్షణమే ప్రజావ్యతిరేక భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని వినతిపత్రంలో కోరారు.

కార్యక్రమంలో కేసంనేని శ్రీఅనిత, దేవరపల్లి చంటి, టీఎస్ఎస్ అధ్యక్షుడు వల్లూరు నరసింహారావు, హర్ష, రాజీవ్, బాలు, తెలుగుయువత పాల్గొన్నారు.

ఆదర్శ రాజకీయనేత ఆలపాటి ధర్మారావుకు ఘన నివాళి

గుంటూరు(కార్పొరేషన్), మే 7: మాజీమంత్రి ఆలపాటి ధర్మారావు నిజాయితీకి మారుపేరుగా, ఆదర్శ రాజకీయ నేతగా ప్రజల మన్ననలను పొందిన మహనీయుడని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. మంగళవారం దుగ్గిరాల మండలంలోని మోరంపూడి గ్రామ సమీపంలో ఉన్న ఆలపాటి ధర్మారావు సమాధి దర్మస్థలి వద్ద జరిగిన 21వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆలపాటి ధర్మారావు న్యాయవాద వృత్తితో ప్రారంభమై రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించి కాం గ్రెస్‌వాదిగా, దుగ్గిరాల, వేమూరు ఎమ్మెల్యేగా, హోంశాఖ, రవాణా శాఖ, ఉన్నత విద్యాశాఖ మంత్రులుగా, శాసనసభ స్పీకరుగా పనిచేసి రాజకీయాలకు వన్నె తెచ్చారన్నారు. 2002లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆలపాటి ధర్మారావును కరువు సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జాతీయ కమిటీకి చైర్మన్‌గా విశిష్ట కృషి చేశారన్నారు. నేటి రాజకీయ నేతలు ఆలపాటి ధర్మారావును ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఆలపాటి ధర్మారావు ధర్మపత్ని నిర్మలానందకుమారి, కుమార్తె నాగళ్ళ పద్మావతి, అల్లుడు నాగళ్ల రాంప్రసాద్‌తో కలిసి ఆలపాటి ధర్మారావు చిత్రపటానికి పూలమాలవేసి దర్మస్థలి వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ , కె.శివారెడ్డి, మండూరి సాంబశివరావు, శంక చంద్రశేఖర్, గ్రేటర్ తెనాలి లెప్రసీ ట్రీట్మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ కీన్ సొసైటీ చైర్మన్ వి.హేమచంద్, కార్యదర్శి శివకుమార్ తదితరులు నివాళులు అర్పించారు.



మాజీమంత్రి ఆలపాటి ధర్మారావు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తదితరులు

కేఎల్‌యూలో కంప్యూటర్ సైన్స్ శిక్షణ

తాడేపల్లి, మే 7: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో వేసవి సందర్భంగా తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు కంప్యూటర్, సైన్స్‌లో మెళకువల గురించి శిక్షణ ఇస్తున్నట్టు కేఎల్‌యూ గ్లగ్ ఇన్‌చార్జి ఆచార్య శ్రీపతిరాయ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 7, 8 తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తమ యూనివర్సిటీలో కంప్యూటర్, సైన్స్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ నెల ఒకటి నుంచి 10వరకు నిర్వహిస్తున్న ఈ శిబిరంలో 200 మంది బాలబాలికలు శిక్షణ పొందుతున్నారన్నారు. సైన్స్ నిపుణులు, శివనాగేశ్వరరావు, మంగళవారం శిబిరానికి హాజరై బాలబాలికలకు సైన్స్ ప్రయోగాలు, సూత్రాలు, మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో ఆదినారాయణ, ఆర్గనైజర్లు ఖ్యాతి, కార్తీక్, నిఖిత, శ్రీజ, రవి సూర్య, సాత్విక్, తేజ, సాయి, జితేందర్, అనూష, గాయత్రిలు శిక్షణను పర్యవేక్షిస్తున్నారు.



విద్యార్థులకు సైన్స్ ప్రయోగాల గురించి వివరిస్తున్న శివనాగేశ్వరరావు

మండలంలో టీడీపీ శ్రేణుల విస్తృత ప్రచారం

దుగ్గిరాల, మే 7: మండలంలోని పలుగ్రామాల్లో టీడీపీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం విస్తృతంగా నిర్వహించింది. రానున్న ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావులను గెలిపించాలంటూ ఇంటింటికీ తిరిగి ఉమ్మడి మేనిఫెస్టో ప్రతులను ప్రజలకు అందించారు. దుగ్గిరాలలో రథం సెంటర్ నుంచి మెయిన్‌రోడ్‌లోనూ, ముర్తుజానగర్‌లలో ప్రచారం కొనసాగించారు. చిలువూరు గ్రామంలో వీధి, వీధిలో తిరుగుతూ, సైకిల్ గుర్తుకు ఓటువేయాలంటూ ప్రజలను ఓట్లభ్యర్థించారు. టీడీపీ, బీజేపీ, జనసేన జెండాలతో కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ పత్రాల నమూనాలతో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. చిలువూరులో సర్పంచ్ మాణిక్యం, చిలులువూరు శేషగిరి, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్, జలాలుద్దీన్,, సాదిక్, ఎంపీటీసీలు, జబీన్, రోజమరియమ్మ, ఏసుపాదం, మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, తోటకూర సీతారామయ్య, యడ్ల బాలకృష్ణ, పలువురు టీడీపీ మహిళలు, తెలుగుయువత ప్రచారం నిర్వహించారు. టీడీపీ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చిలువూరులో ప్రచారం నిర్వహించారు. కలకోటి నాగేశ్వరరావు, చందోలు విక్టర్‌పాల్, పాతకోటి భాస్కరరావు, చిలువూరు అమృతయ్య, మార్తయ్య, తెలుగుయువత నాయకులు పినపాటి జీవన్, పినపాటి కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.



చిలువూరులో ప్రజలకు బ్యాలెట్ పత్రాల నమూనాలను చూపుతూ అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ఓటు వేయడం పౌరుల బాధ్యత

గుంటూరు సిటీ, మే 7: ఓటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని పౌరులు తమ బాధ్యతను నెరవేర్చాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) గుంటూరు, కృష్ణ జిల్లాల క్షేత్ర ప్రచార అధికారి ఆర్ రమేశ్చంద్ర పిలుపునిచ్చారు. గుంటూరు లాం పరిధిలోని చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గుంటూరు జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశంలో సగర్వంగా తలెత్తుకుని నిలిచేలా ప్రజాస్వామ్యయుత, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించాలని కోరారు. చలపతి కళాశాల ప్రిన్సిపాల్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులంతా తమ కుటుంబసభ్యులు, మిత్రులు ఓటింగ్‌లో పాల్గొనేలా ప్రచారం చేయాలని కోరారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా, సీబీసీ తయారు చేసిన 'ఓటరు అక్షరాస్యత, అవగాహన, భాగస్వామ్యం' కరపత్రికను ఎం చంద్రశేఖర్ విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్వహించిన క్విజ్ విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా సీబీసీ క్షేత్ర ప్రచార అధికారి ఆర్ రమేశ్చంద్ర విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చంద్రశేఖర్ విద్యార్థుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా గుంటూరు-అమరావతి రహదారిపై ప్రదర్శన నిర్వహించారు.



విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న సీబీసీ క్షేత్ర అధికారి రమేశ్చంద్ర

టీడీపీ కూటమి ప్రభంజనం ఖాయం

- టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్

గుంటూరు, మే 7 : రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రత్తిపాడు ఎన్నికల కోఆర్డినేటర్ తాడిశెట్టి మురళీమోహన్ ధీమా వ్యక్తం చేశారు. తాడికొండ నియోజకవర్గం ఫణిదం గ్రామంలో సర్పంచ్ బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 21 వ డివిజన్ కృష్ణబాబు కాలనీలో చింతలదేవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాల్లో ఆయన హాజరై ప్రసంగించారు. పట్టాభిపురంలోని తాడిశెట్టి కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని సీఆర్ నగర్‌కు చెందిన వైసీపీ శ్రేణులు కుంచపు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మూకుమ్మడిగా తాడిశెట్టి మురళిమోహన్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా టీడీపీ కూటమికి జోరుగా అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, చేసినా ఓటమిని నుంచి తప్పించుకోలేరని మురళీమోహన్ హెచ్చరించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు తిరుపతి, ఏసునాథం, శ్రీనివాసులు, భాస్కర్, మంగారావు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు, నాయకులు

వైభవంగా మహా గణపతికి అభిషేకం

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులోని శ్రీ వైకుంఠ శ్రీనివాసమూర్తి దేవాలయంలో మహా గణపతి స్వామికి ప్రత్యేక అభిషే కాలను భక్తుల సమక్షంలో నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆవు పాలు, పన్నీరు, కొబ్బరి నీరు, గంధం తో అభిషేకించి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయ కులు తోట రామకృష్ణ, తిరుమలశెట్టి భరత్, బాబు, తోట సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై మాట తప్పిన జగన్

- మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నెకంటి

గుంటూరు(తూర్పు), మే 7 : ఎస్సీ వర్గీకరణపై జగన్ మాట తప్పి, మడమ తిప్పాడని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ మాదిగ మండిపడ్డారు. స్థానిక అంబేద్కర్ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్లీనరీ సమావేశాల్లో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానాలు చేసి, క్యాబినెట్ సమావేశాల్లో మాత్రం దానిని ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. పైగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి, ఎస్సీల సంక్షేమానికి రూపొందించిన 27 పథకాలను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీట్లు కేటాయింపులో కూడా సామాజిక న్యాయం పాటించలేదని, వైసీపీలో మాదిగలకు తగిన గుర్తింపు, గౌరవం లేవన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు మాదిగలకు 15 సీట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. అన్ని విధాలుగా మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న టీడీపీ, ఎన్డీఏ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం చేస్తున్నట్టు వివరించారు. ముఖ్యంగా గుంటూరు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి, నసీర్ అహ్మద్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టోలో మాదిగలకు వచ్చే పథకాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘ నాయకులు కాకర్లమూడి రమేష్, మాసిపోగు రమేష్, సుద్దపల్లి వినోద్‌బాబు, ఎడ్లవల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు గణేష్, ఆరిఫ్, పద్మజ తదితరులు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

● టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గిరి గణేష్

తెనాలి, మారీసుపేట మే 7: రానున్న ఎన్నికలలో బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ, ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ తెనాలి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గిరి గణేష్ కోరారు. స్థానిక ముత్తెంశెట్టిపాలెం 15వ వార్డులో మంగళవారం టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గిరి గణేష్ అధ్వర్యంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాను చూపుతూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు గాజుగ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆరిఫ్, సాయి, బాలాజి, రవి, యల్లాప్రగడ పద్మజ, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తున్న టీడీపీ నాయకులు

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేయాలి

● టీడీపీ తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాంబిరెడ్డి

కొల్లిపర, మే 7: ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర రెవెన్యూ కార్యాలయం అవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూహక్కు చట్టం అమలుతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాయంలో ఉన్న అధికారులకు టీడీపీ నాయకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సంబంధించిన జీవోను చించివేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ నాయకులు భీమవరపు లంకకోటిరెడ్డి, అరిమండ వెంకటరెడ్డి, బొంతు చంద్రిక, షేక్ రఫీ, వల్లభాపురం బసవయ్య కోమటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట మే 7: స్థానిక కొత్తపేటలోని దేవిప్రియ ఫంక్షన్ హాల్ వద్ద శ్రీశైల భక్త సేవా సమితి తెనాలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో మంగళవారం పాదచారులకు, పట్టణ ప్రజకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైల భక్త సేవా సమితి సభ్యుడు కేబీఎస్ గుప్తా మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఎండ వేడిమికి పాదచారులకు, పట్టణ ప్రజలకు ప్రతిరోజు చల్లని మజ్జిగ, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎ.వెంకటసుబ్బయ్య, పి.గోవర్ధన్, కొడాలి భారతి, పాండురాజు తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

తెనాలి, మారీసుపేట మే 7: స్థానిక కొత్తపేటలోని స్టార్ హెల్త్ అండ్ అలీడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి కార్యాలయంలో మంగళవారం హెల్త్ హాస్పటల్స్ వారి సౌజన్యంతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్టార్ హెల్త్ అండ్ అలీడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచి మేనేజర్ రామకృష్ణ ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు సుమారు 200మందికి బీపీ, మధుమేహం, ఎముకల పటుత్వం, నరముల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, హెల్త్ హాస్పటల్ సీఈవో గిరిబాబు, వలి, మురళి, జీవన్, రామారావు, స్టార్ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మణ్ తదితరులు



కొల్లిపర మండలం కొత్తబొమ్మువానిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

● టీడీపీ మండల అధ్యక్షుడు చినకోటిరెడ్డి

కొల్లిపర, మే 7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర శివారు కొత్తబొమ్మువానిపాలెంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినకోటిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేస్తున్న కూటమి అభ్యర్థులు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు గుదిబండి గోవర్ధన రెడ్డి, అడపా నారాయణరెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, భీమవరపు కిశోర్‌రెడ్డి, కంచర్ల అమృతరాజు, భీమవరపు లంకకోటిరెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, భీమవరపు వేణుగోపాల్‌రెడ్డి, భీమవరపు కమల, గుదిబండి శివబసవమ్మ, ఆరిమండ రజనీ, బొంతు చంద్రిక, టీడీపీ వెంకటరెడ్డి, ఆరిమండ వెంకటరెడ్డి, షేక్ రఫీ, వల్లభాపురం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

● టీడీపీ నాయకుడు రమేష్‌బాబు

తెనాలి రూరల్, మే 7: పింఛన్‌దారులపై ప్రభుత్వం చూపుతున్న విధానం సరైంది కాదని సంగంజాగర్లమూడి టీడీపీ సీనియర్ నాయకులు కొత్త రమేష్‌బాబు అన్నారు. పింఛన్ సొమ్ముకోసం బ్యాంకుల వద్ద పడికాపులు కాస్తున్న వృద్ధులతో రమేష్‌బాబు మంగళవారం మాట్లాడారు. ఖాతాల్లో మైనస్ బ్యాలెన్స్ ఉందని పింఛన్ సొమ్ము అందులో జమ అయ్యాయని పలువురు వృద్ధులు ఆవేదన చెందారని తెలిపారు. వయసు పైబడిన వృద్ధులపై ప్రభుత్వం ఎంతో బాధ్యతగా ఉండాలి, ప్రభుత్వం అందించే పింఛన్‌ను నేరుగా లబ్ధిదారులకు చేరవేయకుండా బ్యాంకు ఖాతాలకు జమచేస్తే వారు ఎలా వాటిని సద్వినియోగం చేసుకోగలరని ప్రశ్నించారు. పింఛన్‌తో అనారోగ్యసమస్యలకు మందులు, పండ్లు వంటివి కొనుగోలు చేసుకుని తినేందుకు ఆసరాగా ఉండాల్సిన సొమ్ము చేతికి దక్కడం లేదని పలువురు వృద్ధులు వాపోతున్నారన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో పింఛన్‌దారులను ఇబ్బందులకు గురిచేయవద్దని రమేష్‌బాబు విజ్ఞప్తి చేశారు.





వర్షంలోనూ పొన్నూరులో ప్రచారం చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

పెదకాకానిలో పలువురు టీడీపీలో చేరిక

పెదకాకాని, మే 7 : పెదకాకాని గ్రామం పాతూరు ముస్లిం పాలెం చెందిన పెదకాకాని గ్రామం మాజీ సర్పంచ్ సయ్యద్ బాజీ కుమారుడు సయ్యద్ మౌలాలి పెదకాకాని గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలోనికి చేరారు. ఆయనను నరేంద్ర మెడలో కండవ వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పెదకాకాని మండలం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మండలం పార్టీ కార్యాలయం కార్యదర్శి షేక్ అజీజ్, పొన్నూరు నియోజకవర్గం మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు సోడాల బాబు, షేక్ ఇస్మాయిల్ , షేక్ అక్బర్, షేక్ లాల్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



నరేంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్ కుమారుడు సయ్యద్ మౌలాలి

నమ్మకముంచి గెలిపిస్తే .. అభివృద్ధి చేసి చూపిస్తా

కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, మే 7: ప్రజలందరూ తనపై నమ్మకముంచి ఓటు వేసి గెలిపిస్తే తెనాలి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలుగుజనచైతన్య పాదయాత్రలో భాగంగా మంగళవారం కూటమి శ్రేణులతో కలిసి నాదెండ్ల మనోహర్ పట్టణంలోని 37, 38 వార్డులలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను విచారించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్రానికి, ప్రాంతానికి జరిగే మంచిని మనోహర్ వివరించారు. ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వార్డులోని మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాదెండ్ల మనోహర్, అపార్టుమెంట్‌లో నాదెండ్ల మనోహరం ఎన్నికల ప్రచారం

కూటమి అభ్యర్థులను గెలిపించండి: మనోహరం

తెనాలి రూరల్, మే 7: రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాదెండ్ల మనోహరం కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డాక్టర్ నాదెండ్ల మనోహరం ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని 27,28 వార్డులలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తన భర్త నాదెండ్ల మనోహర్‌ను గాజుగ్లాసు గుర్తుపై ఓటువేయాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగంజాగర్లమూడిలో ప్రచారం

తెనాలి రూరల్, మే 7: సంగంజాగర్లమూడి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకుందామని ఎంపీటీసీ సభ్యురాలు పాలడుగు వెంకటనర్సమ్మ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కొత్త రమేష్‌బాబు, పాలడుగు రవీంద్ర, ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అస్తవ్యస్తంగా ఎన్నికల అధికారుల నిర్ణయాలు

● గంటల తరబడి వేచివుండి ఓటు హక్కు వినియోగం

● అసౌకర్యాలపై ఉద్యోగుల ఆగ్రహం

పొన్నూరు టౌన్, మే 7: ఎన్నికల విధుల్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు మంగళవారం పొన్నూరులో బారులు తీరారు. పట్టణ శివారులోని వీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోలింగ్ కేంద్రాని అధికారులు ఏర్పాటుచేశారు. అయితే ఉద్యోగులకు ఇచ్చిన ఆర్డర్ కాపీలో పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఓ చోట శిక్షణ కేంద్రం, మరోచోట పోలింగ్ కేంద్రం ఉండటంతో ఉద్యోగుల అభ్యంతరాలను పరిగణలోని తీసుకుని అధికారులు శిక్షణ కేంద్రం వద్దే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ విషయం ఉద్యోగులకు తెలియజేయకపోవటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉద్యోగులు వ్యయప్రయాసలుకోర్చి అటుఇటు తిరుగుతూ ఇబ్బందిపడ్డారు. అంతేకాకుండా కళాశాలలో పెద్ద సంఖ్యలో తరగతి గదులు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం ఒక్క తరగతి గదిలోనే పోలింగ్ కేంద్రాని ఏర్పాటు చేశారు. పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు ఒకే గదిలో ఓటు హక్కు వినియోగించుకోవలసిరావటంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. దీనిపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరం తెలపటంతో మరో గదిలో కూడా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటంతో కొంతవరకు పరిస్థితి మెరుగుపడింది. అయితే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు కదలి రావటంతో పోలింగ్ కేంద్రం వద్ద ఎట్టువంటి సౌకర్యాలు కల్పించలేకపోవటంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు, పోలింగ్ కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్లు ఈదుగు గాలులకు నేలవాలాయి,. ఉద్యోగులు ఎండలో వేచి వుండలేక తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవలసిందేనని ఉద్దేశ్యంతో కళాశాల చెట్ల కిందే గంటల తరబడి వేచివుండి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కళాశాల ప్రధానరహదారి నుంచి కిలో మీటర్ దూరంలో ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ కేంద్రాని టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పరిశీలించి ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించటంతోపాటు, ఇబ్బంధులు లేకుండా చూడాలని ఎన్నికల అధికారులను కోరారు.



పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు బారులు తీరిన ఉద్యోగులు

తెనాలిలో...

తెనాలి అర్బన్, మే 7: తెనాలిలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఉద్యోగులు బారులు తీరారు. కొన్ని కేంద్రాల్లో సిబ్బంది త్వరితగతిన బ్యాలెట్ జారీ చేయలేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గంటల తరబడి వేచి చూడలేక తిరిగి వెళ్లిపోయారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టణ ఓటర్లతో పాటు, పట్టణంలో ఓటు ఉండి ఇతర నియోజకవర్గాలు, జిల్లాల్లో పని చేసే వారికి కూడా ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 6వ నెంబరు కేంద్రంలో సాయంత్రం ఆరు దాటిన తరువాత కూడా రెండు గంటలకు పైగా వేచి ఉన్న వారితో ఓట్లు వేయించారు. మంగళవారం 11 కేంద్రాలలో 1200లకు పైగా ఓటర్లు ఓటు వేశారు. కాగా నియోజకవర్గంలో ఓటు హక్కు ఉండి బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌ను బాపట్ల జిల్లా కేంద్రానికి పంపారు. అక్కడకు వెళ్లిన కొందరు ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు చేరకపోవడంతో వారు నిరాశగా వెనుదిరిగారు. ఎక్కడా కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేని పరిస్థితుల్లో ఫారం-12 మళ్లీ తీసుకుని ఓటు ఉన్న నియోజకవర్గాల్లో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని 7, 8 తేదీల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించింది.





పొన్నూరులో కూలిపోయిన ఉద్యోగుల కోసం వేసిన టెంట్, చెట్లకింద వేచి ఉన్న ఉద్యోగులు

గాలులతో చిరుజల్లులు... ఆందోళనలో రైతులు

కొల్లిపర, మే 7: మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుని పలుచోట్ల గాలులతో చిరుజల్లులు పడ్డాయి. దీంతో రైతులు మరింత ఆందోళనకు గురయ్యారు. మబ్బులు కమ్ముకుని రావటంతో పాటు గాలులు వీచి చిరుజల్లులు పడటంతో చేతికి వచ్చిన మొక్కజొన్న, జొన్న పంటలు ఎక్కడ దెబ్బతింటాయేమోనని రైతుల గుండెల్లో రైళ్ల పరిగెత్తాయి. మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర, తూములూరు, అన్నవరంగౌడపాలెం, హనుమాన్‌పాలెం, బొమ్మువానిపాలెం, దావులూరిపాలెం తదితర గ్రామాల్లో పసుపు వండి ఆరబెట్టి ఉండటంతో రైతులు హడావిడిగా పంటలను రక్షించుకోవటానికి పరుగులు తీశారు. ఆరబెట్టిన పసుపును, మొక్కజొన్న, జొన్నలను రైతులు ఒకచోట చేర్చి పట్టాలు కప్పిరక్షించుకున్నారు. ఇటుక పరిశ్రమ రైతులు వాతావరణంలో వచ్చిన మార్పులను గమనించి ఇటుక బట్టీలకు హడావిడిగా ప్లాస్టిక్ పట్టాలను కప్పించారు. పలు చోట్ల గాలులకు అరటి తోటలు పడిపోయాయి.



కొల్లిపరలో ఇటుక బట్టీ తడవకుండా పట్టాలు కప్పుతున్న కూలీలు



ఈదురు గాలులకు విద్యుత్ తీగలపై వాలిన తాడిచెట్టు



కొల్లిపర సమీపంలో గాలికి పడిపోయిన అరటితోట

● పొన్నూరు టౌన్, మే 7 అకస్మాతుగా వాతావరణం మారి చల్లబడటంతో ప్రజలు మంగళవారం ఉపసమనం పొందారు. గత పది రోజులుగా పొన్నూరు పరిసర ప్రాంతాలో 40 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం వరకు వేడి ఉన్నా సాయంత్రం భారీ గాలులు వీచటంతో పొన్నూరు పరిసర ప్రాంతాలో చెట్లు, కొమ్మలు నెలవాలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కల్గింది.

కూటమి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు: వడ్రాణం

పొన్నూరు టౌన్, మే 7: రాష్ట్రంలో, పొన్నూరులో కూటమి అభ్యర్థుల విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు అన్నారు. మంగళవారం జనసేన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మార్కండేయ బాబు మాట్లాడుతూ పవన్ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కల్యాణ్ పొన్నూరు రాకను అడ్డుకునేందుకు వైసీపీ శ్రేణులు హెలిప్యాడ్‌ను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ ఉదయం 8 గంటలకే వృద్ధులు, యువకులు, కూటమి శ్రేణులు హెలిప్యాడ్ వద్దకు చేరుకోవటం వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. ఓటమి భయంతో వైసీపీ శ్రేణులు ఉన్నారని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు అల్లుడు చేసిన వాఖ్యలను పవన్ కళ్యాణ్‌కు రుద్దటం సమంజసమా అని ప్రశ్నించారు. పొన్నూరులో పవన్ సునామీ చూసిన తర్వాత కూటమి అభ్యర్థుల విజయం ఖాయం అయిందన్నారు. పొన్నూరులో నియంత పాలన చేయాలనుకుంటున్న వైసీపీ నాయకులు బుద్ధి తెచుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో కూటమిపాలన వస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



గొడవర్రులోని పోలింగ్ కేంద్రం వద్ద స్థానికులతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడీ, ట్రైనీ ఐపీఎస్ మనోజ్ హెగ్డే

గుంటూరు, మే 7: జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ పరిశీలించారు. తెనాలి సబ్ డివిజన్ లోని చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పొన్నూరు నియోజకవర్గ సమస్యాత్మక గ్రామాలైన గుండవరం, గొడవర్రులలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన గుండవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, గొడవర్రు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూలలో పర్యటించి అక్కడ ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలను, బందోబస్తుకు సంబంధించి ట్రైనీ ఐపీఎస్ అధికారి, చేబ్రోలు ఎస్సై తో పాటు కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు సమస్యాత్మక పోలింగు కేంద్రాలను సందర్శించి, చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి మనోజ్ హెగ్డే, చేబ్రోలు యస్ ఐ మహేష్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న టీడీపీ శ్రేణులు

ఏపీ లాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయండి

● పట్టణ టీడీపీ అధ్యక్షుడు హరిప్రసాద్

తెనాలి, మారీసుపేట మే 7: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అక్రమ ఏపీ లాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని పట్టణ టీడీపీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి లాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ఏపీ టైటిలింగ్ యాక్ట్ అత్యంత ప్రమాదకరమైన చట్టమని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేస్తారన్నారు. రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులైన తెనాలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కి గాజుగ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేకర్‌కి సైకిల్ గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటేశ్వరావు, దివి అనిత, ఈదర పూర్ణచంద్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, రమ్య, సుధామాధవి, కామేశ్వరి, గుమ్మడి ప్రసాద్, కె శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల

పొన్నూరు టౌన్, మే 7: పట్టణ శివారులోని చింతలపూడి వద్ద ఉన్న పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. జీబీసీ రోడ్డులోని అమ్మవారి ఆలయం వద్ద ఉదయం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి జలాభిషేకాల అనంతరం పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం వీవర్స్ కాలనీ యువత ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రభల ఉత్సవం జరిపారు. పూజా కార్యక్రమాలో పాల్గొనేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.



ప్రత్యేక పూజలందుకున్న పోలేరమ్మ తల్లి

విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాలతో బదిలీలు

తెనాలి అర్బన్, మే 7: విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాలతో జిల్లా ఉపవిద్యా శాఖలో బదిలీలు జరిగినట్లు తెలుస్తోంది. తెనాలి ఉప విద్యా శాఖాధికారిగా ఉన్న నిర్మలను బాపట్ల జిల్లా చీరాలకు మార్చడం, తాడేపల్లి ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న శాంతకుమారిని తెనాలి జిల్లా ఉప విద్యా శాఖ అధికారిగా నియమించడం జరిగింది. ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి ఇచ్చిన వెబ్ ఆదేశాలకు అనుగుణంగానే పలు జిల్లాల్లో ఈ మార్పులు చేశారని చెబుతున్నారు. జోన్‌స్థాయిలో నియామకాలు కాకుండా డివిజన్ స్థాయిలోనే నియామకాలు చేయాలని స్పష్టం చేయడంతో ఈ మార్పులు జరిగినట్లు అవి కూడా కోడ్ అమలులో ఉన్న సమయంలో చేయడం చర్చనీయాంశమైంది.

కఠెవరం శివారులో గుర్తుతెలియని మృతదేహం.. జార్ఖండ్‌వాసిగా గుర్తింపు

తెనాలి రూరల్, మే 7: మండలంలోని కఠెవరం రైల్వే గేటు సమీపంలో కోపల్లె రోడ్డులో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 5న జార్ఖండ్‌కి చెందిన వ్యక్తి కూలి పనులు నిమిత్తం ట్రైన్లో చెన్నై వెళ్తుండగా కనిపించకుండా పోయినట్లు రైల్వేపోలీసులకు ఫిర్యాదు వచ్చిందన్నారు. మంగళవారం ఉదయం కఠెవరం శివారులో ఓ వ్యక్తి మృతిచెంది మృతదేహం కుళ్లి దుర్వాసనతో ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఘటనా స్థలానికి వెళ్లి మృతుడిని పరిశీలించగా అతడి వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా జార్ఖండ్‌కి చెందిన సొరెన్ విజయ్‌కుమార్ (39)గా గుర్తించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

వైభవంగా దశావతారని సన్నిధిలో పూజలు

పెదకాకాని, మే 7 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న దశావతార వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం అమావాస్య సందర్భంగా దశావతార వెంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో ధనలక్ష్మి పూజలో కనకాభిషేకంలో దీపాల అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ బాస్కరరావు దంపతులు, ఆలయ పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.